

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com


నిజామాబాద్ కామారెడ్డి

శనివారం 29 నవంబర్ 2025 9 పేజీలు

సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి

# పల్లెల్లో నెలకొన్న ఎన్నికల సందడి



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రాజకీయంగా కొన్నాళ్లుగా నిశ్శబ్దంగా ఉన్న పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చలు ప్రారంభమయ్యాయి. గ్రామపంచాయతీ ఎన్నికలను డిసెంబర్ 11,14,17 మూడు విడుతలల్లో నిర్వహించాలని ఎన్నికల సంఘం ఆదేశించడంతో పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం నెలకొంది. ఏ చౌరస్తాల్లో చూసినా ఏ పార్టీ నుంచి ఎవరెవరు బరిలో ఉంటారనే చర్చలు జోరందుకున్నాయి.

- పట్టణాలు విడిచి పల్లె బాట పట్టిన నాయకులు
- యువతను విందులు,వాగ్దానాలతో ఆకర్షిస్తున్న వైనం
- అక్క, చెల్లె, బావ అంటూ పలకరింపులు

2లో

## బీసీలకు ద్రోహం చేయొద్దు

**- బీసీల కొరకు ఎంత దూరమైనా వెళ్తాం**

**- ఎమ్మెల్సీ కవిత**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



బీసీలకు ద్రోహం చేయొద్దని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కామారెడ్డిలో ప్రకటించిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అరగంటకు పైగా రైల్వే ట్రాక్‌పై భైఠాయించి నిరసన తెలిపారు. రైలు వచ్చే సమయం అయిందని ధర్నా విరమించాలని పోలీసులు విజ్ఞప్తి చేసినా కవిత ససేమిరా అన్నారు. కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి రైల్వేట్రాక్ వద్దకు చేరుకుని సముదాయించారు. అయినా



భీష్మించుకుని కూర్చోవ డంతో పోలీసులు భారీగా చేరుకుని కవితను అరెస్ట్ చేయడానికి ప్రయత్నించారు. దీంతో జాగృతి కార్యకర్తలు కవిత చుట్టూ వలయ ంగా నిలబడి పోలీసులను అడ్డుకు న్నారు. అరగంట పాటు ట్రాక్‌పై ఉద్రిక్తత చోటు చేసకుంది. కార్య కర్తల అడ్డగింతల మధ్య పోలీసులు భారీ బందోబస్తు మధ్య కవితను అరెస్ట్ చేసి వాహనంలో (మిగతా 2లో)



## నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య ఇందూర్**

గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని బోధన్ మండలం అమ్దాపుర్ గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నిక కోసం జారీ చేసిన నోటిఫికేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని, అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సొంత నిర్ణయాలను అమలు చేయకూడదని అన్నారు. విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా (మిగతా 2లో)

ఎన్నికల సందర్భంగా ర్యాలీలకు

## అధికారుల అనుమతి తప్పనిసరి

**- డి.జేలు పూర్తిగా నిషేధం**

**- పోలీస్ కమీషనర్ వెల్లడి...**

**సూర్య ఇందూరు**



నిజామాబాదు జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎవరైనా ర్యాలీలు నిర్వహించాలి అనుకుంటే సంబందించిన రిటర్నింగ్ అధికారి పోలీస్ అధికారుల అనుమతి తప్పనిసరిగా ఉండాలి. అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించడం చట్టపరమైన చర్యలకు కారణమవుతుంది. కాబట్టి ప్రతి రాజకీయ పార్టీలు,అభ్యర్థులు మరియు నిర్వహకులు నియమాలను పాటించి,ఎన్నికల ప్రక్రియ సవ్యంగా సాగేందుకు పోలీసు శాఖకు సహ కరించాలని కోరుకుంటున్నాం అన్నారు. అదే విధంగా నిజామాబాద్ జిల్లా లో డి.జే లు వాడకం పూర్తిగా నిషేధం. శాంతి భద్రతలు, ప్రజా స్వామ్య వ్యవస్థ రక్షణలో అందరి భాగస్వామ్యం అత్యంత కీలకం అని నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య,ఐ.పి.ఎస్ తెలియజేయడం జరిగింది.

# పల్లెల్లో నెలకొన్న ఎన్నికల సందడి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

**- పట్టణాల నుండి పల్లెల వైపు మలుపు...**

తెలంగాణలో స్థానిక ఎన్నికల షెడ్యూలు విడుదల కావడంతో అనేక రాజకీయ నాయకులు, కార్యకర్తలు పట్టణాలు వదిలి పల్లెల్లోకి షిఫ్ట్ అవుతున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపు సాధించి స్థానిక అధికారం పొందడానికి పట్టణ నేతలు గ్రామీణ ప్రాంతాల్లో చురుకుగా పర్యటిస్తున్నారు.ఈ కసరత్తు పల్లెల్లో రాజకీయ ఉత్కంఠను పెంచుతూ, పార్టీల మధ్య పోటీని తీవ్రతరం చేస్తోంది

**- పట్టణాల నుండి పల్లెల్లోకి రావడానికి కారణాలు...**

ప్రధానంగా హైకోర్టు ఆదేశాలతో ఎన్నికలు జరగడం, రిజర్వేషన్ల మార్పులు పట్టణ నేతలను ఆకర్షిస్తున్నాయి. ప్రత్యేక అధికారుల పాలనలో అభివృద్ధి మందగించడంతో ప్రజలు స్థానిక నాయకులను కోరుకుంటున్నారు, దీంతో పట్టణ నేతలు పల్లెల్లో బలపడాలని ప్రయత్నిస్తున్నారు. యువతకు విందులు,అభివృద్ధి వాగ్దానాలు చేస్తూ పట్టణాల నుండి వచ్చిన నేతలు ఓటర్ల మద్దతు సాధిస్తున్నారు.ఉదయం నుంచే పల్లెల్లో పర్యటిస్తూ అక్క,అన్న,చెల్లి, తమ్ముడు అంటూ పలకరించి యోగక్షేమాలు తెలుసుకుంటున్నా రు. నాయకులు పల్లె బాటపట్టడంతో గ్రామీణంలో ముందస్తుగానే ఎన్నికల సందడి ఏర్పడింది.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ డంకా మోగిస్తాం

**- కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్ - జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా**

**సూర్య నిజాంసాగర్**

స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి విజయ డంకా మ్రుగిస్తామని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ అన్నారు. కామారెడ్డి జిల్లా నూతన డిసిసి అధ్యక్షులుగా ఎంపికైన తర్వాత శుక్రవారం మొదటిసారిగా జుక్కల్ నియోజకవర్గానికి వచ్చిన డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్ కు నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్ రావు పల్లి చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. అనంతరం పిట్లం మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో సన్మాన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్ కు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు తో పాటు జుక్కల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు శాలువాలు కప్పి పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ తాను జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను



అన్నారు. ఒక సాధారణ స్థాయి కార్యకర్త అయిన నన్ను కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం గుర్తించి కామా రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు. తనను డిసిసి అధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తన రాజకీయ గురువు అయిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆశీర్వాదంతో తనకు డిసిసి అధ్యక్ష పదవి దక్కిందని అన్నారు. తాను తన కుటుంబం జీవితాంతం నా రాజకీయ గురువు అయిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కు రుణపడి ఉంటాను అన్నారు. జిల్లాలో డిసిసి అధ్యక్ష పదవి కోసం 30 మంది పోటీ లో ఉండగా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం తనకు డిసిసి అధ్యక్షుడిగా ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో తనతోపాటు డిసిసి అధ్యక్ష పదవి కోసం పోటీపడిన వారందరూ తన సోదరులేనని వారందరినీ కలుపుకొని ముందుకు కొనసాగుతాను అన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి కార్యకర్తలు, నాయకులు, సీనియర్ నాయకులు ప్రతి ఒక్కరి సలహాలు సూచనలు తీసుకుంటూ ముందుకు కొనసాగుతాను అన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, ఎన్నారై భుజంగారి భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ రాం రెడ్డి, సాయి పటేల్, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్ లతోపాటు జుక్కల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాసానిపల్లి సర్పంచ్‌తో పాటు, వార్డు సభ్యులందరు ఏకగ్రీవం.

**- ఏకగ్రీవ తీర్మాణం చేసిన గ్రామస్తులు**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డి పేట్ మండలంలోని మాసానిపల్లి గ్రామ సర్పంచ్ తో పాటు, వార్డు సభ్యులందరినీ శుక్రవారం గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకొంటు తీర్మానం చేశారు. మాసానిపల్లి గ్రామపంచాయతీ ఎన్నికలు రెండో విడతలో జరగనున్నాయి. మాసానిపల్లి సర్పంచ్ స్థానాన్ని అన్ రిజర్వుడ్ మహిళకు రిజర్వ్ చేశారు. ఈ గ్రామ పంచాయతీలో 8 వార్డులు ఉన్నాయి. గ్రామంలో పంచాయతీ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించుకునేందుకు శుక్రవారం గ్రామస్తులు సమావేశమైయ్యారు. పంచాయతీ ఎన్నికలను ఏకగ్రీవం చేయాలని తీర్మానించారు. గ్రామ సర్పంచ్ గా పెద్దపట్లోల్ల సునంద ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వార్డులవారిగా 1 వ వార్డుకు బొల్లారం లక్ష్మి,2 వ వార్డుకు నాగులూరి అంజవ్వ, 3 వ వార్డుకు లోక సింగవ్వ, 4వ వార్డుకు గంగరబోయిన దుర్గవ్వ, 5వ వార్డుకు గంగరబోయిన సంగవ్వ,6 వ వార్డుకు సామల సుగుణవ, 7 వ వార్డుకు చిన్న పట్లోల్ల సుమలత, 8వ వార్డుకు నాసిరి సంతోష్ లను వార్డు సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రామారెడ్డి మండలం అన్నారం గ్రామ పంచాయితి కార్యాలయం లో ఏర్పాటు చేసిన నామినేషన్ ప్రక్రియ ను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ 2 వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నామి నేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని రామారెడ్డి మండలం అన్నారం గ్రామపంచాయతీ కార్యాలయం లో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు చేపట్టిన నామినేషన్ స్వీకరణ ప్రక్రి యను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 3 విడతలలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, నామినేషన్ స్వీకరణ కేంద్రం ముందు గ్రామపంచాయతీలోని వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల వివరాలను ప్రదర్శించాలని, నామినేషన్ సమర్పించే అభ్యర్థులు, ప్రతిపాదించే వారిని మాత్రమే అనుమతించాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ లో ఎన్నికల కమిషన్ జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఉమా లత మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు ద్రోహం చేయొద్దు

*(మొదటి పేజీ తరువాయి)*

తరలించారు. అయినాకార్యకర్తలు పోలీసు వాహనాన్ని వెంబడించారు. కవితను అరెస్ట్ చేసి తీసుకెళ్తున్న వాహనానికి అడ్డుగా పడుకుని నిరసన తెలపగా.. మహిళా కార్యకర్తలను పక్కకు తప్పించారు. అనంతరం కవితను అక్కడినుంచి తరలించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. బీసీలకు ఇచ్చిన హామీ ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని బీజేపీ ఎంపీలు రాజీనామా చేసి బీసీ బిల్లు అమలయ్యేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.రైల్? రోకో చేస్తున్న కవితను పోలీసులు అరెస్ట్? చేస్తున్న క్రమంతో ఆమె కుడిచేతికి గాయమైంది. ఓవైపు కార్యకర్తలు మరోవైపు పోలీసుల పెనుగులాటలో కవిత చేతికి దెబ్బతగిలింది. పోలీసులు అలాగే ఆమెను పోలీస్?స్టేషన్?కు తరలించారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

*(మొదటి పేజీ తరువాయి)*

చూడాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయ పరిమితిని పక్కాగా లెక్కించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొత్త బ్యాంకు అకౌంట్ తెరిచి, ఆ అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు నిర్వహించాల్సి ఉంటుందని సూచించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల అవసరాల నిమిత్తం కొత్త బ్యాంకు అకౌంట్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఆయా బ్యాంకులు వెంటనే అకౌంట్ ఓపెన్ చేసేలా చూడాలన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.



## టెట్ నుంచి మినహాయించాలి

**సూర్య మాక్లూర్**

ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని మండల విద్యాధికారి సత్యనారాయణ కు 2010 కంటే నియామకమైన ఉపాధ్యాయులు ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. 2010 కన్నా ముందు సర్వీస్లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు.టెట్ విషయంలో ఉపాధ్యాయులకు ఎదురవుతున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని,టెట్ అవసరం లేకుండా కేంద్రంపై ఒత్తిడి తీసుకురా వాలన్నారు .డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులుగా కొలువులు సాధించిన వారిని టెట్ రాయాలనడం హాస్యాస్పదమన్నారు.ఏ సబ్జెక్ట్ వారికి ఆ సబ్జెక్టులోనే ప్రశ్న పత్రం నిర్మాణం జరగాలన్నారు.అలా కాకుండా తెలుగు,ఇంగ్లీష్,హిందీ వారు సాంఘిక వ్రాయడం జీవశాస్త్రం వారు గణితం వ్రాయడం అనే విధంగాప్రశ్న పత్రాలు తయారు చేయడం కాకుండా వారి వారి సబ్జెక్ట్ లలో ప్రశ్న పత్రాలు తయారు చేయాలనే అనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ఉపాధ్యాయులందరికి న్యాయం చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జమిలుల్లా, విజయకుమార్,ఉపాధ్యాయులు,పాల్గొన్నారు

## బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ప్రత్యూష

**సూర్య- బిక్కనూర్**

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సర్పంచ్ స్థానాలకు జరుగుతున్న ఎన్నికల్లో బిక్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ స్థానానికి బిఆర్ఎస్ పార్టీ తరపున మాజీ సర్పంచ్ తునికి వేణు సతీమణి తునికి ప్రత్యూష శుక్రవారం నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త తునికి వేణు పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేశాడని, పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తాను తన ఉపాధ్యాయ పదవికి రాజీనామా చేసి పోటీ చేస్తున్నట్లు, పట్టణ ప్రజలు తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అందె మహేందర్ రెడ్డి, బొండ్ల రామచంద్రం, సరస్వతి ప్రభాకర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు అంబల్ల మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ బోడ నరేష్, మాజీ ఆలయ కమిటీ డైరెక్టర్ తాటికొండ బాబు పార్టీ నాయకులు ఉన్నారు.



# జెడ్పిటిసి బరిలో... ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి"

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

"రైతు ఇంటి వెలుగులో పుట్టి... సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధిప్రజా సేవనే లక్ష్యంగా పెట్టుకున్న నాయకుడు అంచెలంచెలుగా ఎదుగు తూ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన వ్యక్తి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి.కామారెడ్డి జిల్లాలోని ఆత్మకూరు గ్రామం నుంచి ప్రజా హృదయాలను గెలుచుకున్న ఈ నాయకుడు రాబోయే ఎన్నికల్లో నాగిరెడ్డిపేట జడ్పీటీసీ స్థానం నుంచి బీఆర్ఎస్ తరఫున బరిలోకి సిద్ధమవు తున్నారు.తండ్రి బాటలో కుమారుడు రైతు దంపతులు రాం రెడ్డి – సాయమ్మ దంపతుల ఇంట జన్మించిన మనోహర్ రెడ్డి చిన్ననాటి నుంచే ప్రజా సమస్యలతో పరిచయం.అయనకు రాజకీయాల్లో తొలి గురువు ఆయన తండ్రి రాం రెడ్డే."1978లో ఉప సర్పంచ్ 1982లో సర్పంచ్ తర్వాత ఎల్లారెడ్డి సహకార బ్యాంక్ డైరెక్టర్గా సేవలందించిన రాం రెడ్డిఅయన చూపిన ప్రజాసేవ మార్గమే మనోహర్ రెడ్డి రాజకీయ జీవితానికి పునాది అయింది.'అంచెలంచెలుగా రాజకీయ ఎదుగుదల' సాధారణ కార్యకర్తగా ప్రారంభమైన ఈ ప్రయాణం ఒక్కో మెట్టుగా ఎదుగుతూ పెద్ద బాధ్యతలవరకూ చేరింది."1989 – నాగిరెడ్డిపేట మండల కాంగ్రెస్ యువజన సంఘం అధ్యక్షుడు 1992%-98 – తాండూర్-కిచ్చెన్నపేట సహకార సంఘం పరిమితి డైరెక్టర్ 2008 – జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి 2014 – ఆత్మకూరు ఎంపీటీసీగా ఘన విజయం 2014 – ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి 2019 – నాగిరెడ్డిపేట జడ్పీటీసీగా 2,023 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2019 ఆగస్టు – జడ్పీటీసీల ఫోరం ప్రధాన కార్యదర్శి 2021 అక్టోబర్ 2 – గాంధీ జయంతి రోజున బీఆర్ఎస్ పార్టీలో చేరిక పదవి కోసం కాదు పదవి ద్వారా ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నానని మనోహర్ రెడ్డి తరచుగా చెబుతుంటారు." రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి' రాబోయే ఎన్నికల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగి రెడ్డిపేట జడ్పీటీసీ స్థానం నుంచి బీఆర్ఎస్ పార్టీ తరఫున బరిలోకి దిగడానికి పార్టీ అధిష్ఠానం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు సమాచారం." ప్రజలకు మరోసారి సేవ చేసే అవకాశం రావాలని ప్రతి ఓటరి సమస్యలో తాను ఉంటానని తాను చేసిన సేవకు ప్రజలు నిలువెత్తు నిదర్శనమని ఆయన ధృడంగా



చెబుతున్నారు." రైతు బిడ్డ నుంచి ప్రజా నాయకుడిగారైతు బిడ్డగా మొదలైన ఈ ప్రయాణం నేడు ప్రజల అభిమా నం, నమ్మకం, విశ్వాసంతో ప్రజా నాయకుడిగా రూపుదిద్దు కుం ది."తండ్రి చూపిన మార్గంలో నడుస్తూ గ్రామాలు తిరుగుతూ సమస్యలు తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపుతూ ప్రజల్లో బలమైన ఆదరణని సంపాదించిన నేత మనోహర్ రెడ్డి.సమాజ శ్రేయస్సే నా లక్ష్యం బీఆర్ఎస్ తరఫున జడ్పీటీసీగా మరోసారి సేవ చేసేందుకు సిద్ధం" అని ధృడంగా చెబుతున్నారు. ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి.ఒక్క నాగిరెడ్డిపేట్ మండలమే కాకుండా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో పాటు కామారెడ్డి జిల్లాలో సుపరిచితుడు. అంతేకాకుండా ఎక్కడ పేదలకు సమస్యలు వచ్చిన అక్కడ ప్రత్యక్షమయ్యే పేదల పక్షపాతి మనోహర్ రెడ్డి అనేక పర్యాయాలు ప్రజల్లో ఉంటూ ప్రజా మన్ననలు పొందుతున్నటువంటి వ్యక్తి మనోహర్ రెడ్డి అని పేద ప్రజలు తమ ఆశాజ్యోతి మనోహర్ రెడ్డి అని ఎల్లవేళలా పేద ప్రజల కొరకే ఆయన సేవ చేసేందుకు ఉన్నారని ప్రజలు అంటున్నారు.

# చీమన్‌పల్లిలో రాజకీయ హీట్!

### - బిఆర్ఎస్-బిజెపి నేతల భారీగా కాంగ్రెస్ చేరిక

**సూర్య ఇందూర్**

సిరికొండ మండలం చీమనపల్లి గ్రామంలో రాజకీయ వేడి పెరిగింది. బిఆర్ఎస్, బిజెపి కీలక నాయకులు సహా 50 మంది ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీలో చేరి గ్రామ రాజకీయాల్లో కొత్త సందేశం ఇచ్చారు. నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి కండువా కప్పి వారిని ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు.రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ"కాంగ్రెస్ పేదల పార్టీ. అందిస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, నాయకులు మా వైపు ఆకర్షితులవుతున్నారు" అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత రేషన్ కార్డు, ఉచిత సన్న బియ్యం, 200 యూనిట్ల



ఉచిత కరెంటు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, రైతు బీమా, రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలే కాంగ్రెస్ బలోపేతానికి కారణమని పేర్కొన్నారు.గత ప్రభుత్వాలు కమిషన్ల రాజకీ యాలు చేసి ప్రజలకు న్యాయం చేయలేదని విమర్శించిన ఎమ్మెల్యే, రాబోయే చీమన్‌పల్లి సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సమక్షంలో,గ్రామ శాఖ అధ్యక్షుడు ఏనుగు రాజేందర్ నేతృత్వంలో క్యాతం జలంధర్ రెడ్డి, ఏలేటి బాపురెడ్డి, కాటిపల్లి నడిపి గంగా రెడ్డి, మాలవత్ లింబాద్రి, మాలవత్ భూపతి, బంతిలాల్, స్వరాజీ, మాలవత్ మదన్‌లాల్, ముఖ్తి తిరుపతి, నాగపురం మహేందర్, సాయిలు, మల్లేష్, ఏనుగు రాజారెడ్డి, గొల్లెం నరసయ్య, శేఖర్ తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, రామచందర్ రెడ్డి, ఎర్రన్న, మండల అధ్యక్షుడు రవి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు గోవిందరావు పూలే వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన జిల్లా ఓబీసీ


**సూర్య ఇందూర్**



మహాత్మా జ్యోతిరావు గోవిందరావు పూలే వర్ధంతి సందర్భంగా ఈరోజు వినాయక్ నగర్ లో హనుమా న్ జంక్షన్ లో గల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. కాంగ్రెస్ ఓబీసీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్.దేశ సామాజిక చరిత్రలో చిరస్థాయిగా నిలిచే మహనీయుల్లో మహాత్మా జ్యోతి రావు పూలే ఒకరు సమాజంలో అణగారిన వర్గాల అక్షరాస్యత, సమాన త్వం, మహిళా సాధికారత కోసం జీవితాంతం పోరాడిన ఆయన పోరాట పటిమ స్ఫూర్తిదాయకం. పూలే జీవిత లక్ష్యం సమాజంలో ఉన్న అస మానతలు, అన్యాయాలు, కులవివక్షను నిర్మూలించే దిశగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం. "విద్య లేకుండా విముక్తి లేదు" అనే ఆయన సందేశం నేటికీ సమాజానికి మార్గదర్శకం.ముఖ్యంగా బాలికల విద్య కోసం స్థాపించిన తొలి మహిళా పాఠశాల భారతీయ విద్యా చరిత్రలో విప్లవాత్మక ఘట్టమని నరేందర్ గౌడ్ గుర్తుచేశారు. సమాజంలోని బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన పూలే కేవలం ఒక సంస్కర్తగానే కాకుండా, రైతు సమస్యలను వెలికి తీసిన తొలి ఉద్యమకారుడు రైతు దోపిడీ, అసమాన వ్యవస్థలపై ఆయన చేసిన రచనలు, ప్రసంగాలు భారత గ్రామీణ సమాజాన్ని మేల్కొల్పిన శక్తిగా నిలిచాయని పేర్కొన్నారు.

## చైల్డ్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీలో ఆన్లైన్ సేఫ్టీ గురించి అవగాహన సదస్సు

**సూర్య మోపాల్**



మోపాల్ మండలం కంజార లో గల సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల లో పీ ఎం శ్రీ కార్యక్రమాలలో భాగంగా చైల్డ్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ లో ఆన్లైన్ సేఫ్టీ గురించి అవగాహన కల్పించడానికి గ్రామీణ బ్యాంకు మేనేజర్ వై పవన్ కుమార్ విచ్చేసి విద్యార్థినులకు ఆన్ లైన్ మోసాల నుండి ఎలా రక్షించుకోవాలో ఆన్‌లైన్ షాపింగ్ చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవడం, తెలియని లింక్‌లపై క్లిక్ చేయకపోవడం వంటి జాగ్రత్తలు పాటించడం, పిల్లలు ఇంటర్నెట్‌ను సురక్షితంగా ఉపయోగించడం, ఆన్‌లైన్‌లో చూడగలిగే విషయాలను నియంత్రించడం, సైబర్ బెదిరింపుల నుండి రక్షించుకోవడం వంటి విషయాల పట్ల పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి. విజయలలిత మాట్లాడుతూ పీ ఏం శ్రీ లో భాగంగా పాఠశాలలో ఎన్నో రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, దీని వలన విద్యార్థులు ఎన్నో ఉపయోగపడే విషయాలు తెలుసుకుంటున్నారని అందులో భాగంగా నేడు ఆన్లైన్ సేఫ్టీ లో సోషల్ మీడియాను జాగ్రత్తగా ఉపయోగించడం, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోకుండా ఉండటం వంటి జాగ్రత్తలు పాటించడం వంటి విషయాలు విద్యార్థినులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ వి పి రూపాని, జె వి పి సునీత, కల్పన, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థినులు భాగం పంచుకోవడం జరిగింది.

## ముప్కాల్ భూదేవ్ ఇండోర్ స్టేడియంలో జూనియర్ బాలబాలికలు కబడ్డీ శిక్షణ శిబిరం

**సూర్య ఇందూర్:**

శిక్షణ శిబిరం అనంతరం వచ్చే నెల డిసెంబర్ నెలలో బాలికల రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు నల్గొండ జిల్లా హాలియా లో మరియు బాలురకు 5 వ తేదీ నుండి 7వ తేదీ మహబూబ్ నగర్ జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో నిజామాబాద్ జిల్లా తరుపున పాల్గొంటారనీ నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆంద్యాల లింగయ్య, కే. గంగాధర్ రెడ్డి తెలియజేశారు. ఈ ప్రోబుల్స్ కు 25 బాలురు, 25 బాలికలు శిక్షణ శిబిరములో పాల్గొంటారని, ఇట్టి జూనియర్ బాల బాలికల కబడ్డీ కోచింగ్ క్యాంప్ కి NRI మోతె సురక్షిత్ రెడ్డి 50,000/- రూపాయలు స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ శిక్షణ శిబిర ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా NRI మోతె సురక్షిత్ రెడ్డి,ముప్కాల్ సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ పాల్ గారు,జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె గంగాధర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ రాజ్ కుమార్ PD, జాతీయ కబడ్డీ క్రీడాకారుడు అశోక్, యూనివర్సిటీ కబడ్డీ క్రీడాకారుడు తిరుపతి రెడ్డి, మోతె గంగారెడ్డి, ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ అంజయ్య ,కనకయ్య, గంగారాం, ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ కబడ్డీ కోచ్ సాయిలు , క్రీడాకారులు మరియు పాల్గొన్నారు.

## ఆది మల్లన్నకు నైవేద్యాలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పడగల గ్రామం లోని ఆది మల్లన్న జాతర ఘనంగా జరుపుకున్నారు. మొదటి రెండు రోజులు అంగరంగ వైభవంగా కార్యక్రమాలు నిర్వహించి చివరి రోజైన నేడు ఆది మల్లన్నకు నైవేద్యాలను సమర్పించారు. అలాగే రైతులు పండి స్తున్న పసుపు పంటను తీసుకువచ్చి స్వామివారికి సమర్పించి మంచి దిగుబడి రావాలని కోరుకున్నారు. ఇట్టి కార్యక్రమాలు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పోలీస్ శాఖ జాతర సందర్భంగా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇట్టి జాతరకు నిజామాబాద్ జిల్లా నే కాకుండా చుట్టు పక్కల జిల్లాల నుండి కూడా భక్తులు హాజరై తమ మొక్కులను తీర్చుకున్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం బిసి యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 135వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ సమానత్వాన్ని చాటిన వ్యక్తి అని అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే చేసిన పోరాటం త్యాగం మరువలేనిదని అన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏ వైఎస్ సంఘం ప్రధాన కార్యదర్శి జాంబవ చమార్, ఉపాధ్యక్షులు డి సుమన్, కార్యదర్శి బీ రణవీర్, బీసీ సంఘం సభ్యులు కిషన్, పల్లికొండ కిషన్, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమాలను పాటించాలి

**సూర్య వేల్పూర్**

గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా ఎన్నికల నియామాలను పాటిస్తూ శాంతియుతంగా పూర్తి చేసుకోవాలని జిల్లా పోలీస్ కమిషనర్ విడుదల చేసిన నిబంధనలు నియమావళిని ఎస్ఐ సంజీవ్ పార్టీలకు నాయకులకు తెలియపరిచారు. పోటీ చేసేవారు ర్యాలీ నిర్వహించాలను కుంటే సంబంధిత రిటర్నింగ్ అధికారి పోలీస్ అధికారులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించడం చట్టపరమైన చర్యలకు కారణమవుతుందన్నారు. ప్రతి రాజకీయ పార్టీ అభ్యర్థులు నిర్వాహకులు నియమాలను పాటించి ఎన్నికలు సవ్యంగా సాగేందుకు పోలీస్ శాఖ కు సహకరించాలని తెలిపారు. అదేవిధంగా డీజేలను పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. శాంతిభద్రతలు ప్రజాస్వామ్య వ్యవస్థ రక్షణలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు.

## దంత, కంటి వైద్య శిబిరం

**సూర్య మోపాల్**

మోపాల్ మండల్ ముదక్ పల్లి జెడ్పిఎచ్ఎస్ లో సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో 174 మంది విద్యార్థులకు కంటి, దంత, పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఓషదాలు అందజేశారు. కంటి వైద్య నిపుణుడు శ్రీ కాంత్, తిరుమల కళాశాల ఇంచార్జి సత్యనారాయణ. ప్రధానోపాధ్యాయురాలు వెంకట లక్ష్మి, సంస్థ పీల్డ్ కో ఆర్డినేటర్ వినోద్ ఉన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ప్రజల మద్దతు

**- అది చూసి ఓర్వలేక ప్రశాంత్ రెడ్డి అబద్ధపు మాటలు - రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఈరోజు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి భీమ్గల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు మొదలైనప్పటి నుండి స్థానిక శాసనసభ్యులు ప్రశాంత్ రెడ్డి తమకు గ్రామాల్లో పోటీ చేయడానికి అభ్యర్థులు లేకపోవడంతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఏం చేయాలో తెలియని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం పై అబద్ధపు మాటలు మాట్లాడుతున్నాడని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చీరాల పంపిణీ, వడ్డీ లేని రుణాలు ఇస్తున్న సందర్భంలో ఇప్పటికే అయోమయంలో ఉన్న ప్రశాంత్ రెడ్డి అవి కేవలం ఎన్నికల కోసమే ఇస్తున్నారని అబద్ధపు మాటలు మాట్లాడుతున్నారని, గతంలో మంత్రిగా చేసిన ప్రశాంత్ రెడ్డికి ఏమి చేయాలో తెలియని స్థితిలో ఉన్నాడ మాణాల మోహన్ రెడ్డి అన్నారు. గతంలో 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ ఏ రోజు కూడా ద్వాక్రా మహిళలకు ఇచ్చిన రుణాలకు వడ్డీ మాఫీ చేయలేదని, మాఫీ చేయాలనే ఆలోచన కూడా వారికి రాలేదని, కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి గారు కోటి మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తుంటే కేవలం ఎన్నికల కోసమే ఇస్తున్నారని తప్పుడు మాటలు



మాట్లాడుతున్నారని,గత మూడు నెలల క్రితం కూడా వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందని అప్పుడు ఎన్నికలు లేవని,మేము ఎప్పుడు ఇస్తున్నాము కాదు మీరు 9 సంవత్సరాల లో ఎందుకు రుణాలు మాఫీ చేయలేదు ఒక్కసారి ఆత్మ శుద్ధి చేసుకోవాలని మానాల మోహన్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన ఇందిరమ్మ చీరలను ఆడపడుచులు గ్రామాల్లో కట్టుకొని మురిసిపోతున్నారని కానీ గతంలో టిఆర్ఎస్ సమయంలో ఇచ్చిన బతుకమ్మ చీరలు నాణ్యత లోపంతో ఇవ్వడం ద్వారా రోడ్ల పైన కాలబెట్టిన సందర్భాలు ఉన్నాయని రైతులు తమ పోలాలకు పిట్టల కాపాలకు వాడిన సందర్భాలు ఉన్నాయని, ఏ రోజు కూడా టిఆర్ఎస్ సమయంలో ఇచ్చిన బతుకమ్మ చీరలను మహిళలు బతుకమ్మ రోజు కట్టుకోలేదని, అంత నాణ్యత లోపంతో టీఆర్ఎస్ చీరలు పంపిణీ చేయడం జరిగిందని మానాల మోహన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజాపాలనను ఓర్వలేకనే ప్రశాంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడుతున్నాడు. రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అందిస్తున్న ప్రజా పాలన ద్వారా జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీలో సర్పంచులు వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలిచే అవకాశాలు ఉన్నాయని గ్రహించిన ప్రశాంత్ రెడ్డి దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు. ప్రశాంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాడడం మానుకోకపోతే కచ్చితంగా స్థానిక సంస్థల్లో ప్రజలు ప్రశాంత్ రెడ్డికి బుద్ధి చెప్పడం జరుగుతుంది .బాల్కొండ లో ప్రశాంత్ రెడ్డి హైదరాబాద్లో కేటీఆర్ అధికారం పోవడంతో మతిస్థిమితం కోల్పోయి అబద్ధపు మాటలు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. జిల్లా ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని ప్రజలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధిని అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మరింత బలం చేకూర్చే విధంగా ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులను అధిక మెజారిటీతో గెలిపించాలని మానాల మోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో భీంగల్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు jj నర్సయ్య, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంట రమేష్,గోపాల్ నాయక్,అన్వేష్, వక మహేష్,దొంకంటి రాజేష్,నాగభూషణం, శ్యామ్ రాజ్,సాయి బాబా,నవీన్,పల్లికొండ అశోక్,గంగాధర్ మరియు పాల్గొన్నారు.

## త్వరలో తెలంగాణ రాష్ట్రంలో పేద రెడ్ల కోసం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు

**- నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి, రెడ్డి ఐక్యవేదిక స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో పేద రెడ్డి సామాజిక వర్గం కోసం జరుగుతున్న పోరాటం వారి హక్కుల కోసం చేస్తున్న ఉద్యమ ఫలితం త్వరలో తెలంగాణ రాష్ట్రంలో పేద రెడ్ల కోసం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుంది.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పలుమార్లు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలకి జానా రెడ్డి కి సుదర్శన్ రెడ్డి కి ప్రభుత్వ సలహాదారులు నరేందర్ రెడ్డి కి పలు మార్లు విన్నవించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు చాలామంది పేదరికంలో ఉన్నారు. ఆయా వర్గాలకు ప్రభుత్వం నుండి కావచ్చు వారికి ప్రత్యేక కార్పొరేషన్ గాని ఏర్పాట చేసి ఆ వర్గాలకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందుతున్నాయి. కానీ ఇప్పటివరకు ఉన్న ప్రభుత్వాలు అగ్రవర్ణాల పేదలకు ఎటువంటి



సాయ సహకారాలు అందించలేదు.రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో పేద రెడ్ల కోసం చాలా కార్యక్రమాలు బహిరంగ సభలు ధర్నాలు ముట్టడి కార్యక్రమాలు చేయడం జరిగింది. అన్ని వర్గాల మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పేద రెడ్ల కు ప్రభుత్వం నుండి ప్రతిఫలాలు అందాలని మేము చాలా సార్లు విన్నవించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అధికారం చేపట్టిన వెంటనే కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని మాట ఇవ్వడం జరిగింది . ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే చట్టబద్ధతతో కూడిన కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ పాలక వర్గాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. రానున్న రోజుల్లో తెలంగాణలో రాష్ట్రంలో ఉన్నటువంటి పేద రెడ్డి సామాజిక వర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు మరియు వ్యవసాయ ఆధారిత కుటుంబాలు దీని ద్వారా రుణాలు పొంది ఆర్థికంగా స్థిరపడే విధంగా కార్పొరేషన్ ద్వారా నిధులు కేటాయించబడతాయని ఈ సందర్భంగా రెడ్డి ఐక్యవేదిక స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి అన్నారు ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం తొందరలోనే కార్పొరేషన్ ఏర్పాటు చేసి మా పేద వర్గాల యొక్క ఆర్థిక ఇబ్బందులను తొలగించాలని ఈ సందర్భంగా వారికి విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక స్టేట్ ప్రెసిడెంట్ ఏనుగు సంతోష్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ ఎలిమినేటి సుమన్ రెడ్డి జేఏసీ చైర్మన్ బద్రు వెంకటేశ్వరరెడ్డి, రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపి జైపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సంజీవరెడ్డి రాజ్ కుమార్ రెడ్డి దయాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో ప్రీమియర్ లీగ్ (NPL) నిర్వహణ

**సూర్య ఇందూరు**



నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ నారాయణ పాఠశాలలో బ్రాంచ్ ఛాంప్స్ (1వ నుండి 5వ తరగతులు) విభాగం కోసం నారాయణ ప్రీమియర్ లీగ్ (NPL) నిర్వహించింది.ఈ కార్యక్రమంలో కో-కో, కబడ్డీ,రన్నింగ్ వంటి వివిధ క్రీడా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి, ఇవి విద్యార్థులలో జట్టు స్ఫూర్తిని, క్రీడా నైపుణ్యాన్ని, ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందిస్థాయి. ఏజిఎం సూర్యవంశి శివాజీ ముఖ్య అతిథిగా,హై స్కూల్ ఆర్ & డి హెడ్ అశోక్, జోనల్ కోఆర్డినేటర్ అజీమా తధితరులతో పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. శివాజీ పటేల్ విద్యార్థులకు కొన్ని ప్రేరణాత్మకమైన మాటలు చెప్పి, కార్యక్రమాల్లో పాల్గొని ఆనందించేలా ప్రోత్సహించారు. పాత్ర నిర్మాణం, క్రమశిక్షణ,జట్టు స్ఫూర్తిలో క్రీడల ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు, విద్యార్థులు ఎల్లప్పుడూ తమ వంతు కృషి చేయాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చందనా,సిబ్బంది సభ్యులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థుల ఉత్సాహ భరితమైన పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు బిఆర్ఎస్ నాయకులు

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండలంలోని బైరాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన జోగు నరసింహులు, పందుల సుధాకర్, గుడికొండ సాయిలుకు కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.పోచారం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి చూసి పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోవు రోజులలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తిలకేశ్వరి రఘు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శశికాంత్, ఏఎంసీ వైస్ చైర్మన్ యామ రాములు, బసవరాజ్ పటేల్, పందరి తదితరులు ఉన్నారు.

## అదుపుతప్పి కారు బోల్తా

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం అమీనాపూర్ గ్రామానికి చెందిన లోలం శ్రీనివాస్ అనే వ్యక్తి ఆర్మూర్ నుండి స్వగ్రామమైన అమీనాపూర్ వెళ్లే క్రమంలో గ్రామ శివారులోని నారద ఆశ్రమం వద్ద కారు అదుపు తప్పి బోల్తా పడింది. కారులోని ఎయిర్ బ్యాగ్స్ తెర్చుకోవడంతో ఆయన ప్రమాదం తప్పిందని తెలిపారు. సంఘటన స్థలానికి పోలీసులు వచ్చి పరిశీలించారు.

## కాలభైరవుని సన్నిధిలో ప్రత్యేక పూజలు

**-కాలభైరవాష్టకం భక్తుల ప్రత్యేక పూజలు**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లాలో రామారెడ్డి- ఈసన్న పల్లిలో వెలిసినటువంటి కాలభైరవ క్షేత్రంలో శుక్రవారం రోజున శ్రీ కాలభైరవాష్టకం సందర్భంగా ఆలయం లో భక్తులు ఉదయాన్నే పవిత్ర స్నానా లు చేసి ఉప్పు పోసి గుమ్మడికాయ పెట్టి పసుపు కుంకుమ నల్ల నువ్వు లు దీపం పెట్టి భక్తులందరూ ప్రత్యేక దీపా లతో ప్రత్యేక పూజలు చేసి ఘనంగా కాలభైరవుని కొలిచారు ,ఈ సందర్భం గా ప్రత్యేక పూజలు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పూజారి ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కాలభైర వాష్టకం చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

## పోలీస్ కిష్టయ్య త్యాగం మరువలేనిది


**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయం వద్ద శుక్రవారం పోలీస్ కిష్టయ్య సంస్మరణ దినోత్సవాన్ని ముదిరాజ్ మహాసభ లింగంపేట్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు సాయికుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన కానిస్టేబుల్ కిష్టయ్య త్యాగం మరువలేమని పేర్కొన్నారు.ఆయన సంస్మరణ సభను ముదిరాజులందరు జరుపుకోవాలని తెలిపారు. ప్రతి తెలంగాణ బిడ్డలు అతని స్మరించుకోవాలన్నారు. అనంతరం పోలీస్ కిష్టయ్య సంస్మరణ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ పెద్దలు బొల్లారం క్రాంతికుమార్,దూరిశెట్టి అశోక్, పెద్ది శివయ్య, శెట్పల్లి సత్యం,చామంతుల వెంకటి,రాజారాం బాలయ్య,శెట్పల్లి కృష్ణయ్య,అంజన్న,అరవింద్, నరేష్,రమేష్, నాగరాజు, రాజారాం సూరి, సురేష్, లింగాల బాలయ్య,రాజరాం చిన్న రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో న్యూసెన్స్ చేసిన వ్యక్తికి జైలు శిక్ష

**బాల్కొండ**



పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం మత్తులో న్యూసెన్స్ చేస్తూ డ్యూటీలో ఉన్న పోలీసులు పై దురుసుగా ప్రవర్తించిన పట్టుబడిన వ్యక్తికి కౌన్సిలింగ్ చేసి కోర్టు ఎదుట హాజరపరచగా కందరపు విజయ్ మద్యం మత్తులో న్యూసెన్స్ సేవించి ఐదు రోజులు జైలు శిక్ష విధించినట్లు అని ఎస్సై శైలేందర్ తెలిపారు. బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం మత్తులో న్యూసెన్స్ చేసిన వ్యక్తికి శుక్రవార కోర్టు 5 రోజుల సాధారణ జైలు శిక్ష విధించిందని బాల్కొండ ఎస్సై శైలేందర్ సూచించారు..అతనికి కు కౌన్సెలింగ్ నిర్వహించి విజయ్ ని కోర్టులో హాజరు పరుచుగా ఆర్మూర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ 5 రోజుల సాధారణ జైలు శిక్ష విదించినట్లు ఎస్సై శైలేందర్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నా ప్రాణ సమానులు

**- ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు**

**సూర్య నిజాంసాగర్**

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ నా ప్రాణ సమానులని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. శుక్రవారం పిట్లం మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో కామారెడ్డి జిల్లా నూతన డిసిసి అధ్యక్షులుగా ఎన్నికైన ఏలే మల్లికార్జున్ సన్మాన సభ జరిగింది. కామారెడ్డి జిల్లా నూతన డిసిసి అధ్యక్షుడిగా ఎన్నికైన ఏలే మల్లికార్జున్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు తో కలిసి మొదటిసారిగా జుక్కల్ నియోజకవర్గానికి వచ్చారు. నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్ రావు పల్లి చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వారికి డప్పు వాయిద్యాలతో, టపాసులు పేలుస్తూ, జై కాంగ్రెస్, నినాదాలు చేస్తూ ఘన స్వాగతం పలికారు. నర్సింగ్ రావు పల్లి చౌరస్తా నుండి పిట్లం మండల కేంద్రం వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీతో వచ్చారు. పిట్లం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం సాయి గార్డెన్లో ఏర్పాటుచేసిన సన్మాన సభ కార్యక్రమం లో ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే నా ప్రాణ సమానులను, పార్టీ కార్యకర్తల కోసం తాను



ఎల్లప్పుడూ అండగా ఉంటాను అన్నారు. కాంగ్రెస్ పార్టీ గరీబోళ్ల పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో గ్రామస్థాయి సాధారణ కార్యకర్త సైతం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కావచ్చు అని అన్నారు. నూతన డిసిసి అధ్యక్షుడు అయిన ఏలే మల్లికార్జున్ సాధారణ కార్యకర్త స్థాయి నుండి నేడు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి గా ఎంపిక కావడమే ఇందుకు నిదర్శనం అన్నారు. మల్లికార్జున్ పార్టీ కోసం పనిచేస్తున్న తీరు, పట్టుదలనే ఆయనకు ఈ స్థాయికి తీసుకువచ్చింది అన్నారు. యువకుడైన మల్లికార్జున్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని ఆ నమ్మకం తనకు ఉందన్నారు. త్రివేణి సంగమం లాంటి జుక్కల్ నియోజకవర్గానికి డిసిసి అధ్యక్ష పదవి రావడం గర్వకారణమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో జుక్కల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం తాను అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నాను అని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ప్రతి గ్రామంలో కలిసి కట్టుగా పని చేసి పార్టీ బలపరిచిన అభ్యర్థు ల విజయానికి కృషి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందన్నారు. జుక్కల్ నియోజకవర్గం లో అవసరమున్న ప్రతి గ్రామానికి రోడ్లను వేస్తామన్నారు. గ్రామాల్లో సిసి రోడ్ల పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గ అభివృద్ధి తన జీవితం ఆశయం అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎన్నారై భుజం గారి భాస్కర్ రెడ్డి, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ రాం రెడ్డి, సాయి పటేల్, జుక్కల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇమ్రోజ్ లతోపాటు,జుక్కల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోర్లం జడ్‌పిహెచ్ఎస్‌కి హరిత స్వచ్ఛత రేటింగ్ 5-స్టార్

**- కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం**

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ మండలంలోని బోర్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ నిర్వహించిన ప్రతిష్ఠాత్మక స్వచ్ఛత ఏవం హరిత విద్యాలయ రేటింగ్-2025లో ఈ పాఠశాల 94.40% స్కోర్ సాధించి 5-స్టార్ రేటింగ్ ను కైవసం చేసుకుంది. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగవాన్ పాఠశాల ప్రధానోపాధ్యా యులు వెంకట రమణకి ప్రశంసా పత్రా న్ని అందించి అభినందించారు. పాఠశాల ప్రాంగణంలో పారిశుధ్యం, హరితవాతావరణ సృష్టి, శుద్ధి చేసిన తాగునీటి సదుపాయం, శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణ వంటి అంశాల్లో పాఠశాల చూపిన కట్టుదిట్టమైన అమలు విధానం ఈ రేటింగ్‌ను అందుకునేలా చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, పీఈటీ శ్రావణ్ కుమార్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జి.జి.కళాశాలలో అకాడమిక్ ఆడిట్ విజయవంతం

**సూర్య ఇందూరు**



నిజామాబాద్ నగరంలోని జి.జి.కళాశాలలో శుక్రవారం అకాడమిక్ ఆడిట్ విజయవంతంగా పూర్తి అయినదని కళాశాల ప్రిన్సిపల్ డా:పి.రామ్మోహన్ రెడ్డి తెలిపారు. కళాశాల విద్య నియమించిన అకడమిక్ అడ్వైజర్స్ బోధన్ ప్రిన్సిపల్ సురేష్, వరప్రసాదులు కళాశాలలోని అన్ని శాఖలను,అనుబంధ విభాగాలను 2022/23, 2023/24 సం.రాలకు సంబంధించిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రంగరత్నం, కోఆర్డినేటర్లు నహీద బేగం, వినయ్ కుమార్,రాజేష్ పాల్గొన్నారు.

## సర్పంచ్ నామినేషన్ దాఖలు చేసిన అనిల్ పటేల్

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షుడు అనిల్ పటేల్ సర్పంచ్ కు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ సందర్భంగా ఆయనతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మద్దతు ప్రకటించారు. ప్రజాభివృద్ధి కోసం పనిచేయడమే తన ప్రధాన లక్ష్యమని అనిల్ పటేల్ ఈ సందర్భంగా తెలిపారు. వినూత్న సేవలు, పారదర్శక పరిపాలన కోసం ప్రజలు తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని గ్రామాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్లడానికి తనకు గ్రామస్తులు ఓటు వేసి చూపించండి గ్రామాన్ని నడిపించే బాధ్యత తనదని తెలిపారు.

## సాదాబైనామా పెండింగ్ అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి**



భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను, సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో ఆయా మండలాల వారీగా సాధించిన ప్రగతిని పరిశీలిం చారు. సాదాబైనామా పెండింగ్ దరఖాస్తుల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీలను తిరస్కరించినట్లైతే అందుకు గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. చిన్నచిన్న కారణాలతో అర్జీలను తిరస్కరించకూడదని, అర్హులైన వారికి యాజమాన్య హక్కులు కల్పించాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా పని చేయాలని హితవు పలికారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితకు గాయం!

**సూర్య కామారెడ్డి టౌన్**

జాగృతి " జనం బాట "లో భాగంగా అధ్యక్షురాలు కవిత 42% కామారెడ్డి లోని అశోక్ నగర్ లో రైలు రోగు నిర్వహించిన సందర్భంలో పోలీసులకు కార్యకర్తలకు తోపులాట జరిగింది, పోలీసుల తోపులాటలో కవిత చేతికి గాయం కాగా పోలీసులు ఆమెను అరెస్ట్చేసి జీపులో ఎక్కించి అక్కడి నుండి తరలించారు.

## గిరిరాజ్ కళాశాలలో ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ నగరం లోని జి.జి.కళాశాలలో శుక్రవారం ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.కుల వివక్షతను ఎదిరిస్తూ, సామాజిక న్యాయం సమానత్వం,స్త్రీవిద్య వంటి అంశాలపై పోరాడిన మహనీయుడు పూలే అని కళాశాల ప్రిన్సిపల్ డా:పి.రామ్మోహన్ రెడ్డి తెలిపారు.పూలే స్ఫూర్తిని కొనసాగించడమే నిజమైన నివాళి అని వైస్ ప్రిన్సిపల్ రంగరత్నం అన్నారు. కార్యక్రమంలో దండుస్వామి, రామస్వామి,రంజిత, వినయ్ కుమార్, రాజేష్,నహీదా బేగం,జయప్రసాద్,పూర్ణచంద్రావు, అధ్యాపకులు, విద్యార్థులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సైన్స్ చెకుముఖి పోటీలో మైనార్టీ విద్యార్థుల ప్రతిభ

**సూర్య,లింగంపేట్**



సైన్స్ చెఖి ముఖి పోటీలో లింగం పేట్ మైనార్టీ విద్యార్థులు ప్రతిభ చూపించి జిల్లాలో ప్రథమస్థానం సాధించినట్లు లింగంపేట్ మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట్ రాములు తెలిపారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో జన విజ్ఞాన వేదిక నిర్వహించిన సైన్స్ చెకుముఖి పోటీలో లింగంపేట్ మైనార్టీ గురుకుల విద్యార్థులు శ్రీహరి 10 వ తరగతి విద్యార్థి,ముఖేష్ 9 వ తరగతి విద్యార్థి, నాసర్ 8 వ తరగతి విద్యార్థులు ప్రతిభ సాధించి ప్రశంషా పత్రాలు అందుకున్నారు. డిసెంబర్ 3 వ వారంలో కరీంనగర్ లో జరిగే రాష్ట్రస్తా యి పోటీకి వీరు ఎంపికయ్యరని పేర్కొన్నారు.విద్యార్థులను మైనార్టీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు ,అభినందించారు.

## కళాకారుడు విఠల్ రెడ్డి పదవీ విరమణ సన్మానించిన కలెక్టర్

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కళాకారుడు విఠల్ రెడ్డి తన పదవీ విరమణ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్ ను కలిసి తన పదవీ విరమణ గురించి తెలియజేశారు ఈ సందర్భంగా కలెక్టర్ వారితో మాట్లాడు తూ పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించి ఆయనకు శాలువా కప్పి సన్మానించారు.తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుడు విఠల్ రెడ్డి పదవి విరమణ పొందిన సందర్భంగా శుక్రవారం జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబం ధాల అధికారిణి తిరుమల, సారధి కళాకారులు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బందికి ఉలెన్ బ్లాంకెట్స్‌లు , టి షర్ట్స్ లు ప్రధానం చేసిన పోలీసు కమిషనర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



చలికాలంలో విధుల నిర్వహణ కష్టమవుతున్నదన్న ముందు జాగ్రత్తలో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, నిజామాబాదులోనీ ఎ.ఆర్ /సివిల్ పోలీస్ సిబ్బందికి ఉలెన్ బ్లాంకెట్స్, టీ షర్ట్స్ లు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ చలికాలం సమీపిస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు ఈ ఉలెన్ బ్లాంకెట్స్ లు సద్వినియోగం చేసుకోవాలని , విధి నిర్వహణలో కూడా క్యారీ చేసి అవసరనిమిత్తం ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు డి. సి. పి ( ఎ. ఆర్ ) రామ్ చందర్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ( అడ్మిన్ ) , తిరుపతి ( వెల్ఫేర్ ) తదితరులు కలరు.

## అప్పుల బాధ భరించలేక వ్యక్తి ఆత్మహత్య

**సూర్య- బిక్కనూర్**



అప్పుల బాధ భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని జంగంపల్లిలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చిట్టబోయిన అంజయ్య (42) అనే వ్యక్తి గ్రామ శివారులో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై చెప్పారు. మృతుడు చేసిన అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు

# భూభారతి రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన పెండింగ్ దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ ఆరా

## - ఆర్డీవో తాహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

భూ భారతి, రెవెన్యు సదస్సుల పెండింగ్ దరఖాస్తులు విద్యార్థులకు అందించే సర్టిఫికెట్స్ లపై శుక్రవారం సాయంత్రం ఆర్డీఓ తహసిల్దార్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.భూ భారతి రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన పెండింగ్ దరఖాస్తుల






పై మండలాల వారీగా రెవెన్యూ అధికారులతో క్షేత్ర స్థాయిలో సమగ్ర సమీక్ష నిర్వహించారు. సమీక్ష సందర్భంగా వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత మాడ్యూల్ లో ఎన్ని పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ , నోటీసులు జారీచేసిన వివరాలు అలాగే క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అన్ని వివరాలను ఆన్లైన్లో సమగ్రం గా అప్లోడ్ ల పై ఆరా తీశారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శ కాలకునుగు ణంగా సాదాబైనా మా దరఖాస్తులను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. తిరస్కరణకు గురైన దరఖాస్తుల విషయంలో స్పష్టమైన, వివరణాత్మక కారణాలను తప్పనిసరి గా నమోదు చేయాలని ఆదేశించారు.దరఖాస్తులు అందిన వెంటనే అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వెంటనే మంజూరీ జాబితాలను పంపాలని నిర్దేశించారు. ఆధార్ కోసం అవసరమైన విద్యా ర్థులకు జనన ధృవీకరణ పత్రాలను అత్యంత త్వరితగతిన జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ విక్టర్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ'లో బీబీపేట జడ్పీహెచ్ఎస్‌కు 5-స్టార్ రేటింగ్

## - కామారెడ్డి జిల్లాలో ప్రథమ స్థానం - కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేత

**సూర్య బీబీపేట్**

బీబీపేట మండలంలోని "తిమ్మయ్యగారి సుశీల నారాయణరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల" (TSNR ZPHS) అరుదైన గౌరవాన్ని దక్కించుకుంది. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ 2025' (Swachh evam Harith Vidyalaya 2025) రేటింగ్‌లలో ఈ పాఠశాల అత్యుత్తమ ప్రమాణాలను ప్రదర్శించి, 5-స్టార్ (5-Star) రేటింగ్‌ను కైవసం చేసుకుంది. అంతేకాకుండా, ఈ రేటింగ్‌లో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రథమ స్థానంలో నిలిచి విజయకేతనం ఎగురవేసింది.ఈ అద్భుత విజయాన్ని పురస్కరించుకుని, ఈరోజు (శుక్రవారం) కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా



కలెక్టర్ ఆశిష్ సంగవాన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మూల రవీంద్రారెడ్డి గారికి ప్రశంసాపత్రాన్ని అందించి ప్రత్యేకంగా అభినందించారు.పాఠశాల ఆవరణలో పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుదల, మరియు పర్యావరణ పరిరక్షణ పట్ల పాటిస్తున్న అత్యుత్తమ ప్రమాణాలకు ఈ అవార్డు నిదర్శనం. ముఖ్యంగా సురక్షిత తాగునీరు, మెరుగైన పారిశుధ్యం, హరిత వాతావరణం మరియు శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణ వంటి కీలక అంశాలలో పాఠశాల కనబరిచిన అత్యుత్తమ పనితీరుకు గాను ఈ 5-స్టార్ రేటింగ్ దక్కింది.ప్రశంసాపత్రం అందుకున్న అనంతరం ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి మాట్లాడుతూ.. "ఈ ఘనత సాధించడం మా పాఠశాలకు ఎంతో గర్వకారణం. ఇది మా ఉపాధ్యాయ బృందం అంకితభావం, విద్యార్థుల క్రమశిక్షణ మరియు 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ' అందించిన క్రియాశీలక సహకారంతోనే సాధ్యమైంది. ముఖ్యంగా, మా పాఠశాల భవన పునర్నిర్మాత శ్రీ తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి ఉన్నత ఆశయాల స్ఫూర్తితో పాఠశాలకు జాతీయ స్థాయి గుర్తింపు తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తాము" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, ఇతర ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవ ఆధ్వర్యంలో ఆదినారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య ఇందూరు**




నిజామాబాద్ నగరంలోని మారుతి నగర్ స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవ ఆధ్వర్యంలో మారం ఆదినారాయణ రెడ్డి పుట్టినరోజు వేడుకలను మరియు మారం యశ్వంత్ రెడ్డి,మల్లేశ్వరి వివాహ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సురాబత్తుని శ్రీనివాసరావు డిస్ట్రిక్ట్ చైర్మన్ ఐ క్యాంప్స్, పాల్గొని ప్రసంగించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాలను దివ్యాంగుల కొరకు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే శుక్రవారం లయన్స్ క్లబ్ సభ్యులైన మారం ఆదినారాయణ రెడ్డి పుట్టినరోజు వేడుకలను దివ్యాంగుల మధ్యలో నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలోస్నేహ సొసైటీ కార్యదర్శి,ఎస్. సిద్దయ్య,అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవ కార్యదర్శి కుమ్మరి పోశెట్టి,దివ్యాంగ బాలలు,సిబ్బంది పాల్గొన్నారు.

# వార్డ్ సభ్యునిగా పోటీలోకి మేకల నర్సింలు

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ వేగంగా సాగుతున్న నేపథ్యంలో, శుక్రవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు మేకల నరసింహులు వార్డ్ సభ్యుని పదవికి నామినేషన్ దాఖలు చేశారు.నామినేషన్ సందర్భంగా మాట్లాడిన న నర్సింలు ప్రజా అభివృద్ధి, వినూత్న సేవలు, పారదర్శక పరిపాలన తన లక్ష్యాలని పేర్కొన్నారు. ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు..

# ఇన్ సర్వీస్ టీచర్స్ కు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

**సూర్య బాల్కొండ**




బాల్కొండ మండల విద్యాశాఖాధికారి కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు రాజేశ్వర్ కి వినతిపత్రాన్ని సమర్పించారు,ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల ను టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని అన్నారు,వారు ఈసందర్భంగా మాట్లాడుతూ సెప్టెంబర్ 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఉపాధ్యాయులందరూ ఉద్యోగంలో కొనసాగాలంటే రెండు సంవత్సరాల లోపు టెట్ తప్పనిసరిగా పాస్ కావాలనడం ఉపాధ్యాయుల ను ఎంతో మనోవేదనకు గురి చేస్తుందన్నారు. 25 నుంచి 30 సంవత్సరాల సర్వీస్ చేసినా ఉపాధ్యాయులు మన రాష్ట్రంలో సుమారుగా 45 వేల మంది ఉన్నారని ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2011 సంవత్సరంలో జీవో నెంబర్ 51 లో ఇచ్చిన మినహాయింపు కారణంగా టెట్ రాయలేదని 15 సంవత్సరాల తర్వాత ఇప్పుడు సుప్రీం కోర్ట్ తీర్పును అనుసరించి ఉపాధ్యాయులందరినీ తప్పనిసరిగా టెట్ పాస్ కావాలని షరతులు పెడుతూ మానసిక క్షోభ కు గురిచేయడం సమంజసం కాదన్నారు తక్షణమే కేంద్ర ప్రభుత్వం 2009 విద్య హక్కు చట్టాన్ని సవరించి 2010 సంవత్సరం కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులందరికీ టెట్ నుండి మినహాయింపు ఇస్తూ చట్ట సవరణ చేయాలని, తెలుగుభాషా ఉపాధ్యాయులు వారు ప్రభుత్వానికి నివేదించాలని మండల విద్యా శాఖాధికారికి విజ్ఞప్తి చేశారు.2010 కన్నా ముందు ఉన్న సీనియర్ ఉపాధ్యాయులకు 'టెట్' నుండి మినహాయింపును ఇవ్వాలి. ఇది సాధ్యం కాని పక్షములో ఎవరి విషయాల వారీగా వారి "సబ్జెక్ట్స్ ఎక్కువ మార్కులు కేటాయించి పేపరను తయార్ చేయాలి.అందరు సీనియర్ ఉపాధ్యాయులకు ప్రతీ పేపర్ లో పాస్ మార్కులు 40 గా పరిగణించి పరీక్షలు నిర్వహణ పైన తెల్పిన మా యొక్క డిమాండ్లను సహృదయంతో మీరు అంగీకరించి, మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి చేరవేయగలర ఆశిస్తున్నా మన్నారు.

# గంగమ్మ వాగు వద్దని నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ త్వరితగతిన పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



గంగమ్మ వాగు వంతెనను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.శుక్రవారం రామారెడ్డి మండలంలోని గంగమ్మ బ్రిడ్జిని కలెక్టర్ సందర్శించారు. వంతెనకు అనుసంధానమయ్యే రహదారి భాగంలో ఏర్పడిన గుంతను పరిశీలిస్తూ సంబంధిత అధికారులతో పరిస్థితిని సమీక్షించారు.అధికారులు వంతెన భద్రత, రహదారి పునరుద్ధరణ చర్యలు తక్షణ మరమ్మతుల పై చర్చించి, సంబంధిత శాఖలను వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ, రహదారి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా తక్షణం పునరుద్ధరణ పనులు చేపట్టాలని సూచించారు.ఈ సందర్శనలో ఆర్అండ్బీ విభాగం నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.మోహన్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రవితేజ, అలాగే రామరెడ్డి మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్ఓ) పాల్గొన్నారు.

# రోడ్ల మరమ్మతు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

## - పనుల ప్రగతిని పరిశీలించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి**



ప్రజలకు రవాణా సదుపాయం మెరుగుపర్చేందుకు వీలుగా చేపడుతున్న రోడ్డు మరమ్మతు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రధాన రహదారులకు మరమ్మతులు జరిపిస్తుండగా, క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న పనులను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. మాధవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద, బైపాస్ రోడ్డు మార్గంలో, డిచ్పల్లి రైల్వే స్టేషన్ ఎదురుగా ప్రధాన రహదారిపై కొనసాగుతున్న రోడ్ల మరమ్మతు పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులను పూర్తి చేయించాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. పనులు నాణ్యతతో చేపట్టేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని, పది కాలాల పాటు ఈ పనులు ప్రజలకు ఉపయుక్తంగా నిలిచేలా మన్నికగా జరిపించాలని సూచించారు. కాగా, నిజామాబాద్ నగరంలో గోల్ హనుమాన్ నుండి పూసలగల్లి కి వెళ్ళే మార్గంలో రోడ్డు మరమ్మతులు చేపట్టాల్సి ఉన్న ప్రాంతాలను సైతం కలెక్టర్ పరిశీలించారు. పనులను ఇంకనూ ప్రారంభించకపోవడం పట్ల ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణమే పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, వారం, పది రోజుల అనంతరం తాను మరోమారు క్షేత్రస్థాయి పరిశీలన చేయడంతో పాటు పనుల ప్రగతిని సమీక్షిస్తానని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్ అండ్ బీ అధికారి ప్రవీణ్, నగర పాలక సంస్థ సహాయ కమిషనర్ రవీంద్ర సాగర్, ఇనాయత్ తదితరులు ఉన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్.శుక్రవారం రామారెడ్డి మండలం మొండి వీరన్న తాండా లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. రైతుల నుండి కొనుగోలు జరుగుతున్న వరి నమూనాలను స్వయంగా తనిఖీ చేసి మాయిశ్చర్ శాతం (తేమ స్థాయి) ను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి మాయిశ్చర్ శాతం ప్రభుత్వ సాధారణ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, తూకం, నాణ్యత పరీక్షల్లో పూర్తి పారదర్శకత పాటించాలని,రైతులకు ఇబ్బందులు రాకుండా అధికారులు మరింత సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రంలో బరువులు, తూకం యంత్రాలు, మాయిశ్చర్ మీటర్లు సరిగా పనిచేస్తున్నాయా అని పరిశీలించారు.కలెక్టర్ వెంటdrdo సురేందర్, సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ శాఖ అధికారి శ్రీకాంత్ , ఎమ్మార్వో ఉమ లత, రైతులు, తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ అభ్యర్థులకే ప్రజల మద్దతు

**- మానాల**


**సూర్య,భీమ్‌గల్**



గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకే ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు మొదలైనప్పటి నుండి స్థానిక శాసనసభ్యులు ప్రశాంత్ రెడ్డి తమకు గ్రామాల్లో పోటీ చేయడానికి అభ్యర్థులు లేకపోవడంతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఏం చేయాలో తెలియని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం పై అబద్ధపు మాటలు మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాలు ఇస్తున్న సందర్భంలో ఇప్పటికే అయోమయంలో ఉన్న ప్రశాంత్ రెడ్డి అవి కేవలం ఎన్నికల కోసమే ఇస్తున్నారని అబద్దపు మాటలు మాట్లాడుతున్నారన్నారు. గతంలో మంత్రిగా చేసిన ప్రశాంత్ రెడ్డికి ఏమి చేయాలో తెలియని స్థితిలో ఉన్నాడని పేర్కొన్నారు. గతంలో 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఏ రోజు కూడా డ్వాక్రా మహిళలకు ఇచ్చిన రుణాలకు వడ్డీ మాఫీ చేయలేదని, మాఫీ చేయాలనే ఆలోచన కూడా వారికి రాలేదని గుర్తు చేశారు. కాని ఇప్పుడు రేవంత్ రెడ్డి కోటి మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తుంటే కేవలం ఎన్నికల కోసమే ఇస్తున్నారని తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని, గత మూడు నెలల క్రితం కూడా వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందని అప్పుడు ఎన్నికలు లేవని తెలియదా అని ప్రశ్నించారు. మేము ఎప్పుడు ఇస్తున్నామనేది కాదు మీరు 9 సంవత్సరాల లో ఎందుకు రుణాలు మాఫీ చేయలేదని ప్రశ్నించారు. ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని మానాల మోహన్ రెడ్డి సూచించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన ఇందిరమ్మ చీరలను ఆడపడుచులు గ్రామాల్లో కట్టుకొని మురిసిపోతున్నారన్నారు. గతంలో టిఆర్ఎస్ సమయంలో ఇచ్చిన బతుకమ్మ చీరలు నాణ్యత లోపంతో ఇవ్వడం ద్వారా రోడ్ల పైన కాలబెట్టిన సందర్భాలు ఉన్నాయని, రైతులు తమ పోలాలకు పిట్టల కాపాలకు వాడిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. ఏ రోజు కూడా టిఆర్ఎస్ సమయంలో ఇచ్చిన బతుకమ్మ చీరలను మహిళలు బతుకమ్మ రోజు కట్టుకోలేదని, అంత నాణ్యత లోపంతో టీఆర్ఎస్ చీరలు పంపిణీ చేయడం జరిగిందని మానాల మోహన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజాపాలనను ఓర్వలేకనే ప్రశాంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడుతున్నాడని అన్నారు. రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అందిస్తున్న ప్రజా పాలన ద్వారా జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీలో సర్పంచులు వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలిచే అవకాశాలు ఉన్నాయని గ్రహించిన ప్రశాంత్ రెడ్డి దిక్కుతోచని స్థితిలో ఉన్నాడని పేర్కొన్నారు. ప్రశాంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాడడం మానుకోకపోతే కచ్చితంగా స్థానిక సంస్థల్లో ప్రజలు ప్రశాంత్ రెడ్డికి బుద్ధి చెప్పడం జరుగుతుందన్నారు  బాల్కొండలో ప్రశాంత్ రెడ్డి హైదరాబాద్ లో కేటీఆర్ అధికారం పోవడంతో మతిస్థిమితం కోల్పోయి అబద్ధపు మాటలు మాట్లాడుతున్నా రన్నారు. జిల్లా ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని ప్రజలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధిని అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మరింత బలం చేకూర్చే విధంగా ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులను అధిక మెజారిటీతో గెలిపించాలని మానాల మోహన్ రెడ్డి ఓటర్ల ను కోరారు. ఈ కార్యక్రమంలో భీంగల్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు నర్సయ్య, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంట రమేష్, బాధవత్ గోపాల్ నాయక్, అన్వేష్, వాక మహేష్, దొనకంటి రాజేష్, నాగభూషణం, శ్యామ్ రాజ్, సాయి బాబా, నవీన్, పల్లికొండ అశోక్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన తెలుగు కాంప్లెక్స్ సమావేశాలు

**సూర్య బాల్కొండ**



బాల్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ఫలవంతంగా ముగిసాయి ఈ సమావేశాలు ఉపాధ్యాయులలో బోధనా సామర్థ్యాలను పెంపొందిస్తాయని మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగు ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ సమావేశం జరిగింది. సమావేశాలలో నేర్చుకున్న అంశాల ద్వారా విద్యార్థులకు మెరుగైన బోధన అందించి విద్యాభివృద్ధి సాధించాలని ఆయనకోరారు. ఈ సమావేశంలో పాఠశాలలలో గ్రంథాలయము ఆవశ్యకత... నిర్వహణ బాలల గ్రంథాలయ నిర్వహణ సమితి ఏర్పాట్లు, ఎస్ఏ 1 పరీక్ష ఫలితాలపై సమీక్ష.. వెనుకబడిన విద్యార్థుల అభివృద్ధి గురించి తీసుకుంటున్న చర్యలు మొదలగు అంశాల గూర్చి సమావేశంలో చర్చించనైనది. ఛందస్సు, పద్య విశిష్టత గూర్చి చర్చించనైనది.మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ గ్రంథాలయ నిర్వహణ,ప్యానల్ బోర్డు వినియోగము వివిధ అంశాల గూర్చి తగు సూచనలు సలహాలు ఇవ్వనైనది. .ఈ సందర్భంగా ఇటీవల కాశీలో సన్మానం పొందిన పద్య కోకిల డాక్టర్ బొచ్కర్ ఓం ప్రకాష్ కు, నాగుల రాజేందర్ గౌడ్ లను మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ సెక్రటరీ శ్రీలక్ష్మి, స్టేట్ రిసోర్స్ పర్సన్ ఓం ప్రకాష్, జిల్లా రిసోర్స్ పర్సన్ నాగుల రాజేందర్ గౌడ్ ,కిరణ్మయి, భారతి, సావిత్రి, సుజాత, సరస్వతి, సౌడ రవి, శ్రీనివాస్, నాగరాజు, వివేకవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవరాల లక్ష్మీనృసింహస్వామి “గిరిప్రదక్షిణము”

**సూర్య కామారెడ్డి టౌన్**



సోమవారం ఉదయం 8 గం నుండి కామారెడ్డిజిల్లా-మాచారెడ్డిమండలం-లచ్చపేటగ్రామం-పుట్టలు-గుట్టలు-కొండలు,కోనలు పచ్చనిప్రకృతి సోయగా లకు నిలయం. గుండ్లలో వెలసిన, పురాతన,కోరిన-వరాలనుకురిపించే,లక్ష్మీనరసింహస్వామిగుడిచుట్టూ... 3కిలోమీటర్ల గిరిప్రదక్షిణము వందలాదిమంది భక్తులచే-అత్యంత వైభవముగా జరుగును.తదుపరి, తీర్థ- ప్రసాదవితరణ ఉండును.ఈ గిరిప్రదక్షిణలో ముఖ్యఅతిథులుగా చిలుకూరుశివాలయంప్రధానార్చకులు-బ్ర.శ్రీసురేశ్-ఆత్మరామ్-మహారాజ్, మరియు కామారెడ్డి,సంకష్టహర మహాగణపతిక్షేత్రవ్యవస్థాపకులు, బ్ర.శ్రీ గంగవరం ఆంజనేయశర్మగారు, స్థానిక పురోహితులు, బ్ర.శ్రీజయరాం గారుపాల్గొంటున్నారు.

## ముసాయిదా విత్తన బిల్లు-2025 పై అభిప్రాయాల సేకరణ

**- ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ వెల్లడి**

**సూర్య నిజామాబాద్, జిల్లా ప్రతినిధి**



వ్యవసాయ శాఖ ద్వారా రూపొందించిన ముసాయిదా విత్తన బిల్లు -2025 పై శుక్రవారం అభిప్రాయ సేకరణ జరిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వ్యవసాయ అధికారులతో పాటు రైతు ప్రతినిధులు, విత్తన డీలర్లు, కంపెనీలు, విత్తన ఉత్పత్తిదారులతో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ముసాయిదా విత్తన బిల్లులోని అంశాలపై చర్చించి వారి అభిప్రాయాలను సేకరించారు. ముసాయిదా బిల్లులో పొందుపర్చిన నాసిరకం విత్తనాల కారణంగా పంట ఉత్పత్తి, విక్రయ దశలో రైతులకు నష్టం కలిగితే నిర్ణీత కాల పరిమితితో రైతులకు చట్టబద్దంగా నష్ట పరిహారం అందించేలా నిబంధనలపై చర్చించారు. విత్తన ఉత్పత్తి కార్యకలాపాలకు సంబంధించి స్పష్టమైన, సమర్థవంతమైన నియంత్రణ వ్యవస్థను బిల్లులో చేర్చడం, పత్తి, వరి, పప్పు ధాన్యాలు, మొక్కజొన్న, కూరగాయలు తదితర విత్తనాల ఉత్పత్తి, విక్రయ ధరల నియంత్రణ కోసం నిబంధనలు, విత్తన విక్రయదారుల లైసెన్సింగ్ వ్యవస్థ, మార్గదర్శకాలు, సీడ్ టెస్టింగ్, విత్తనాల దిగుమతి, విత్తన ప్రాసెసింగ్ యూనిట్ల నియంత్రణలో ఉన్న లోపాల సవరణ తదితర అంశాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించారు. ముసాయిదా విత్తన బిల్లుపై సేకరించిన అభిప్రాయాలను ప్రభుత్వానికి పంపిస్తామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లపై సంశయం

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలంలోని పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అభ్యర్థులు రిజర్వేషన్లపై సంశయంతో ఉన్నారు. గ్రామాల్లోని రిజర్వేషన్లు కేటాయింపు జరిగిన విషయం పత్రిక ముఖంగా వెలువరించకపోవడంతో పోటీ చేసే అభ్యర్థులు గందరగోళానికి గురవుతున్నారు. కేవలం మౌఖికంగా ప్రజలు మాట్లాడుకున్న రిజర్వేషన్లు తప్ప ఇంకా పత్రికాముఖంగా ప్రకటించకపోవడంతో అలాగే నామినేషన్ల స్వీకరణ యొక్క విధివిధానాలు కూడా కరారు కాకపోవడంతో గ్రామాల్లోని ఆశావాహులు సందేహంతో ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఏ గ్రామానికి ఏ రిజర్వేషన్లు కేటాయించారన్న విషయం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే వేల్పూర్ మండలం నిజాంబాద్ జిల్లాలోని పేరుగాంచిన మండలం కావడంతో అందరి చూపు వేల్పూర్ మండలం పైనే ఉన్నదన్న విషయం విధితమే .

## జాతీయస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ లో ప్రతిభ చూపిన రెంజర్ల పాఠశాల విద్యార్థి

**సూర్య బాల్కొండ / ముప్కాల్**



నవంబర్ 18 నుంచి 23 తేదీ వరకు భోపాల్ లో జరిగిన జాతీయ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ లో రేంజర్ల ఉన్నత పాఠశాల విద్యార్థిని కే అంకిత, గైడ్ టీచర్ మల్లేష్ లు పాల్గొన్నారు . ఈ ప్రదర్శనలో పాల్గొన్నటువంటి240 ఎగ్జిబిట్స్ తో పోటీపడి అంకిత టాప్ 15లో ఎంపిక కావటం జరిగింది, కావున ఈ ఫుడ్ ప్రిజర్వేషన్ టాబ్లెట్స్ కు సంబంధించి పేటెంట్స్ హక్కులకు దరఖాస్తు చేయడం జరిగింది. త్వరలోనే వివరాలను మెయిల్ ద్వారా పంపిస్తామని ఎన్సీఈఆర్టీ వారు చెప్పారు. ఈ ప్రాజెక్టుకు ఆర్థిక సహాయం, గడ్డం రమేష్ పాఠశాల యాజమాన్యం అంకితకు చేయడం జరిగింది, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జక్కుల రవికుమార్ పాఠశాల బృందం అంకిత ను గైడ్ టీచర్ మల్లేష్ ని,గడ్డం రమేష్ ని ఘనంగా సన్మానించి ఇంకా ఈ విద్యార్థిని భవిష్యత్తులో ఇటువంటి అనేక ప్రదర్శనలో పాల్గొనాలని ఆకాంక్షించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం గ్రామ పెద్దలు పాల్గొని ఆమెను అభినందించరు.

## భూదేవ్ ఇండోర్ స్టేడియంలో జూనియర్ బాలబాలికలు కబడ్డీ శిక్షణ శిబిరం

**సూర్య బాల్కొండ / ముప్కాల్**




బాల బాలికల కబడ్డీ శిక్షణ శిబిరం అనంతరం వచ్చే నెల డిసెంబర్ నెలలో బాలికల రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు నల్గొండ జిల్లా హాలియా లో  బాలురకు 5 వ తేదీ నుండి 7వ తేదీ మహబూబ్ నగర్ జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో నిజామాబాద్ జిల్లా తరుపున పాల్గొంటారనీ నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఆంద్యాల లింగయ్య, కె గంగాధర్ రెడ్డి తెలియజేశారు.ఇట్టి జూనియర్ బాల బాలికల కబడ్డీ కోచింగ్ క్యాంప్ కి ఎన్ఆర్ఐ మోతే సురక్షిత్ రెడ్డి యభైవేల రూపాయలు స్పాన్సర్ చేయడం జరిగింది.ఈ శిక్షణ శిబిర ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎన్ఆర్ఐ మోతే సురక్షిత్ రెడ్డి,ముప్కాల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కిరణ్ పాల్ ,జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె గంగాధర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ రాజ్ కుమార్ పీడీ, జాతీయ కబడ్డీ క్రీడాకారుడు అశోక్, యూనివర్సిటీ కబడ్డీ క్రీడాకారుడు తిరుపతి రెడ్డి, మోతే గంగారెడ్డి, ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ అంజయ్య గారు,కనకయ్యసార్, గంగారాం, ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ కబడ్డీ కోచ్ సాయిలు , క్రీడాకారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కు బిగ్ షాక్

**- సొసైటీ చైర్మన్ కాంగ్రెస్‌లో చేరిక**

**సూర్య- బిక్కనూర్**



మండలంలో బిఆర్ఎస్ కు పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీ సీనియర్ నాయకుడు, మండలంలోని పెద్ద మల్లారెడ్డి సింగిల్ విండో సొసైటీ చైర్మన్ బాలగోని రాజా గౌడ్ శుక్రవారం ఆ పార్టీకి రాజీనామా చేసి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో రెడ్డి సంఘ మండల ఉపాధ్యక్షుడు సతీష్ రెడ్డి, బండి బాబా గౌడ్, వెంకటస్వామి గౌడ్, స్వామి గౌడ్, రాముగౌడ్,సూరం శ్రీధర్, ధనరాజ్, మెరుపుల గణేష్, కాషాగౌని శ్రీనివాస్, భూషణం, స్వామి ముదిరాజ్, చల్మెడ బాబు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాగిరెడ్డి, సురేందర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ఎల్లం రెడ్డి, సత్తయ్య, శ్రీనివాస్, బాలు సంతోష్ తతిదారులు పాల్గొన్నారు.

# ముగిసిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాలు-2025 జిల్లా స్థాయి పోటీలు శుక్రవారం పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఎంఈఓ సురేందర్,మాజీ ఎంఈఓ డానియల్,జిల్లా చెకుముకి కన్వీనర్ లక్ష్మణ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి శాస్త్రీయ వైఖరిని అభివృద్ధి చేసుకోవాలని,మూఢనమ్మకాలు, డ్రగ్స్, బెట్టింగ్స్ వంటి దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలని సురేందర్ హితవు పలికారు. శాస్త్రీయ దృక్పథంతోనే మంచి పౌరులుగా ఎదగడం,పురోగతి సాధ్యమవుతుందని డానియల్ స్పష్టం చేశారు.




అలాగే శాస్త్రీయ జ్ఞానంతో పాటు విలువలతో కూడిన జీవన నైపుణ్యాలు అలవర్చుకోవాలని లక్ష్మణ్ సూచించారు. జిల్లాలోని 14 మండలాల నుండి మొత్తం 78 మంది విద్యార్థులు పాల్గొనగా, మంథని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,మంథని జిహెచ్ఎస్ తెలుగు మీడియం, అంతర్గాం కేజీబీవీ రెసిడెన్షియల్,ప్రయివేటు పాఠశాలల నుండి సోక్రటిక్ హార్ట్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ ఏడాది రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు డిసెంబర్ మూడో వారంలో కరీంనగర్ జిల్లాలో జరగనున్నాయని,జిల్లా విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరుకావాలని నిర్వాహకులు ఆహ్వానించారు. జిల్లా నలుమూలల నుండి పోటీలకు హాజరైన విద్యార్థులకు భోజన వసతిని ఏర్పాటు చేసిన దేవేందర్ సింగ్‌కు నిర్వాహకులు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.రత్నం,సైన్స్ ఉపాధ్యాయురాలు శ్రీలక్ష్మి,జేవీవీ సభ్యులు షకీల్,జై.శ్రీ విష్ణు,స్వామి,ఎండి.రహీం,కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణుల మనోభావాలను దెబ్బతీస్తే సహించేది లేదు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



బ్రాహ్మణుల మనోభావాలను దెబ్బతీసేలా ఎవరైనా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని పెద్దపల్లి జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వెంకట కిషన్ రావు,ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రావు, ఉపాధ్యక్షులు లక్ష్మణ్ రావు, మనోహర్ రావు లు అన్నారు. శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బ్రాహ్మణ సమాజాన్ని అవమాన పరుస్తూ కుల విరోధాలను రెచ్చగొట్టే విధంగా అసభ్యకరమైన పాట పాడిన జీ.డి సారయ్యపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. టీబిఎస్-ఎస్ఎస్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో బ్రాహ్మణ సమాజాన్ని కించపరిచేలా వ్యవహరించిన సారయ్య పై ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ప్రతి ఒక్కరు ఇతరుల మనోభావాలను గౌరవించాలని ముఖ్యంగా బహిరంగ వేదికలపై లేదా సామాజిక మాధ్యమాలలో మాట్లాడేటప్పుడు సున్నితత్వంతో వ్యవహరించాలని సూచించారు. యూట్యూబ్ నుండి బ్రాహ్మణ సమాజానికించపరిచేలా ఉన్న పాటలను తొలగించే విధంగా కృషి చేసినందుకు బ్రాహ్మణ సంఘం రాష్ట్ర చైర్మన్ వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ, అధ్యక్షులు మోత్కూరి రాము, కోశాధికారి సముద్రాల విజయ సారథి లకు పెద్దపల్లి జిల్లా బ్రాహ్మణ సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే, బాధ్యులైన వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## యాదవ చారిటబుల్ ట్రస్ట్ జాబ్ మేళాకు అనూహ్య స్పందన

**- ఆశలు చిగురింప చేసిన జాబ్ మేళా భారీగా పాల్గొన్న అభ్యర్థులు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించినట్లు యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ అన్నారు. యాదవ చారిటబుల్ ట్రస్ట్ తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోనీ యాదవ భవన్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. తొలుత శ్రీకృష్ణుడికి జ్యోతి ప్రజ్వాలన చేసినంతరం, ట్రస్ట్ ప్రార్థన గీతం ఆలకించినంతరం జాబ్‌మేళాను ప్రారంభించారు. ఈ జాబ్‌మేళాలో 16కంపెనీలు పాల్గొనగా 893మంది నిరుద్యోగులు హాజరయ్యారు. ఇందులో 173మంది ఉద్యోగులు వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరికి ఇంటర్వ్యూలు నిర్వహించగా, వారిలో ప్రతిభ కనబరిచిన వారిని వివిధ ఉద్యగాలకు ఎంపిక చేశారు. ఎంపికైన వారిలో 19 మందికి ఆయా కంపెనీల ప్రతినిధులు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈకార్యక్రమంలో మదర్ థెరిస్సా కాలేజీ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ట్రీనీటి ఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్ వి.అశోక్, అఖిల భారత యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేందర్ యాదవ్, ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు ఓదెల యాదవ్, ట్రస్ట్ ఉపాధ్యక్షులు చిలారపు పర్వతాలు యాదవ్ ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్,కో ఆర్డినేటర్స్ బైటెన్ సిల్వ్ ఇన్స్టిట్యూట్ ఇంఛార్జీ నరేష్, కార్తికేయ హెచ్ఆర్ సోల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ కార్తికేయ, తదితరలు పాల్గొన్నారు.

## గురుకులలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు...!

**సూర్యఎల్లారెడ్డి**



చలికాలం ప్రారంభంతో జలుబు, దగ్గు, ఫ్లూ వంటి సీజనల్ వ్యాధుల బెడద పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఠాకూర్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో పలువురు విద్యార్థులకు అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. చలికాలంలో ప్రతిరోజూ స్నానం చేయడం, శుభ్రమైన దుస్తులు ధరిస్తూ అవి ఎండలో బాగా ఆరినవే వాడాలని సూచిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలలో వండిన మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసిన ఠాకూర్, పరిశుభ్రతపై పాఠశాల సిబ్బంది తీసుకుంటున్న జాగ్రత్తలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ బాలరాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ గోవింద్ రెడ్డి, హెచ్ఈఓ జనార్దన్ రెడ్డి, ఏఎన్ఎం ఇందిరా, సంయుక్త, ఆశావర్కర్ లావణ్య, ఉపాధ్యాయులు మంజూర్ ఖాన్, ప్రవీణ్ కుమార్, ఖాజా, దత్తాత్రేయ, శివ ప్రసాద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## షీ టీం ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన కార్యక్రమం..!

**- బాలికల రక్షణ కొరకే షీ టీం పనిచేస్తుంది - శ్రీశైలం, సుప్రజ**

**సూర్య ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి మండలంలోని అడవి లింగాల గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం షీ టీం బృందం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థనులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో షీ టీం బృంద సభ్యురాలు సుప్రజ, శ్రీశైలం మాట్లాడారు బాలికల రక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న 'షీ టీం. ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు వంటి అంశాలపై వారికి పూర్తి వివరాలు తెలిపారు. విద్యార్థినులకు, మహిళలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు,ఏదైనా సమస్యలు తలెత్తితే 8712686094 కు లేదా సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్19 30 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

**సూర్య మాక్లూర్**



మండల పరిధిలోని వేణుకిషన్ నగర్ వద్ద గల కిరాణా దుకాణంలో అక్రమంగా మద్యం విక్రయం జరపడంతో మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ పోలీస్ సిబ్బందితో దాడి చేయగా 6 లీటర్లు 480 ఎమ్ఎల్ మద్యం సీజ్ చేసి దుకాణ యజమాని కాలేవర్ గంగాప్రసాద్‌పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## కర్ణాటక ప్రాంతానికి చేరుకున్న ఎల్లారెడ్డి అయ్యప్ప స్వాములు

**సూర్యఎల్లారెడ్డి**

శబరిమల మహాపాదయాత్ర ఈనెల 3 న ఎల్లారెడ్డి అయ్యప్ప ఆలయం నుండి బయలుదేరిన గురు వినయ్ గురుస్వామి, వసంత్ గురుస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ ఆంధ్ర కర్ణాటక దాటుకొని తమిళనాడు లోనికి చేరుకున్నట్లు తెలిపారు అయ్యప్ప స్వాములు భూపాల్ గురు స్వామి 6వ పాదయాత్ర ప్రవీణ్ గురు స్వామి 3వ పాదయాత్ర 14-12-202న అఖిలాండకోటి బ్రహ్మాండ నాయక అయ్యప్ప స్వామి దర్శనం తర్వాత తిరిగి వస్తామని తెలిపారు.

## పెద్దపల్లి మండలంలో నామినేషన్ వేసే కేంద్రాలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపెల్లి మండలంలోని గ్రామపంచాయతీలో సర్పంచ్‌గా పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు సమర్పించే కేంద్రాలు గ్రామాల వారిగా అప్పన్నపేట గ్రామపంచాయతీ భవనంలో అప్పన్నపేట అభ్యర్థులు,భోజన్నపేట, చీకురాయి గ్రామాల అభ్యర్థులు చీకురాయి రైతు వేదికలో,బొంపల్లి కనగర్తి, కాపులపల్లి గ్రామాలకు చెందిన అభ్య ర్థులు రాంపల్లి గ్రామపంచాయతీ భవనంలో, గౌరెడ్డి పేట,హనుమంతుని పేట, ముత్తారం గ్రామాలకు చెందిన అభ్యర్థులు ముత్తారం గ్రామపంచాయతీ భవనంలో, కొత్తపల్లి మూలసాల గ్రామాలకు చెందిన అభ్యర్థులు కొత్తపల్లి రైతు వేదికలో, మారే డుగొండ, గుర్రంపల్లి, రాం పల్లి గ్రామాలకు చెందిన అభ్యర్థులు రాంపల్లి రైతు వేదికలో,పెద్దకల్వల, పెద్దబొంకూరు,నిమ్మనపల్లి గ్రామాలకు చెందిన అభ్యర్థులు పెద్ద కలు వల గ్రామ పంచాయతీ భవనంలో,రాఘవపూర్,అందుగులపల్లె గ్రామాలకు చెందిన అభ్యర్థులు రాఘవపూర్ రైతు వేదికలో, రాగినేడు, కుర్మపల్లి,బ్రాహ్మణపల్లి గ్రామాలకు చెందిన అభ్యర్థులు బ్రాహ్మణపల్లి రైతు వేదికలో,సబితం రంగాపూర్,దేవునిపల్లి గ్రామాలకు చెందిన అభ్యర్థులు రంగాపూర్ గ్రామపంచాయతీ భవనంలో, తురకల మద్దికుంట, నిట్టూరు గ్రామాలకు చెందిన అభ్యర్థులు తురకల మద్దికుంట గ్రామపంచాయతీ భవనంలో నామినేషన్లు వేసేందుకు కేంద్రాలుగా కేటాయించారు.

## విశ్రాంతిభవనాన్ని ప్రారంభించిన జిఎం లలిత్ కుమార్

**సూర్య-గోదావరిఖని**




ఇక్కడి సింగరేణి రామగుండం ఏరియా-1 సివిల్ డిపార్టమెంట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన విశ్రాంతి భవనాన్ని శుక్రవారం ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ ప్రారంభించారు. ముందుగా ప్రత్యేక పూజ కార్యక్రమం అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి ఇక్కడి సివిల్ డిపార్ట్‌మెంట్‌లో ఎందరో అధికారులు, కాంట్రాక్టర్‌లు వివిధ పనుల నిమిత్తం వచ్చే పోయే వారికి ఈ విశ్రాంతి భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అందరి అభ్యర్థన మేరకు రూ.3.70 లక్షలతో నిర్మించి నూతన భవనాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం చంద్ర శేఖర్, డిజిఎం సివిల్ వరప్రసాద్, అధికారులు నాగేశ్వర్ రావు, రవీందర్ రెడ్డి, వసంత్ కుమార్, హన్మంత రావుతో పాటు సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళోద్ధరణకు కృషి చేసిన మహానీయుడు జ్యోతిరావు పూలే

**- మంథనిలో ఘనంగా పూలే వర్ధంతి వేడుకలు**

**సూర్య మంథని**



అంటరానితనం,కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహానీయుడు జ్యోతిరావు పూలే అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం మంథనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించినారు. ఈ సందర్భంగా మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ మాట్లాడుతూ, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు పొందడానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసి అన్ని మతాలు, కులాల ప్రజలను చేర్చుకొని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు మంథని సత్యనారాయణ,పేరవేన లింగయ్య, ఊదరి శంకర్, ఆరెల్లి కిరణ్ గౌడ్,చంద్రు రాజమల్లు, దొరగోర్ల శ్రీనివాస్, ఎరుకల ప్రవీణ్,కొత్త శ్రీనివాస్, మంథని శ్రీనివాస్, బాలాజీ, మబ్బు తిరుపతి, భూడిద రంజిత్, ఎరుకల రమేష్ బాబు, ఇల్లుటం రమేష్, పసుల ప్రసాద్, తాళ్ల సత్యనారాయణ, ఫయీమ్, గణేష్ పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి...

**సూర్య, గొల్లపల్లి**



వెలివాడలకు అక్షర దారులు వేసిన క్రాంతిదర్శి, సామాజిక విముక్తి దేశంలో నిజమైన మహాత్ముడు, సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రములో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కోమల్ల జలంధర్ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కచ్చు కొమురయ్య, తాడూరి సత్యం, బలభక్తుల కిషన్, దేవరకొండ శ్యామ్, రజక సంగం అధ్యక్షులు కలకోట సత్యం, సంగేమ్ కళ్యాణ్, ఆవుల ప్రవీణ్,జక్కుల శ్రీనివాస్, గంగాధర మధుసూదన్ , జావీద్, సాతల తిరుపతి, ముదిరాజ్ సంఘ సభ్యులు ఐతరవేని వెంకటేష్, ఐతరవేని మధు, బోండ్ల నర్సయ్య, బోండ్ల కిరణ్, బోండ్ల తిరుపతి, బోండ్ల రాజయ్య, బోయపోతూ రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసిన ఆటో డ్రైవర్ శ్రీనివాస్ గౌడ్

## - బాధలు చెప్పుకొని న్యాయం కోరిన ఘటన

**సూర్య రాజంపేట**

కామారెడ్డి మండలంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పర్యటన సందర్భంగా చోటుచేసుకున్న ఒక సంఘటన ఇప్పుడు జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ శ్రీనివాస్, ప్రజల సమస్యలు వినడానికి వచ్చిన కవితను కలిసి తన గుండెభారం వెల్లగక్కాడు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం వల్ల తన వంటి వందలాది మంది జీవితం దెబ్బతిని పోయిందని ఆయన వేదన వ్యక్తం చేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ"సంవత్సానికి 12,000 ఆర్థిక సాయం అందిస్తామని చెప్పి కాంగ్రెస్ మమ్మల్ని నమ్మించింది. మా కుటుంబం, మా మంచి రోజులు మొదలవుతాయని ఆశపడ్డాం. కానీ ఎన్నికలు గెలిచాక మాట మార్చేశారు. మాకు వచ్చిన నష్టం ఎవరు భరిస్తారు? మా జీవితాలు అయోమయం అయ్యాయి. మా పిల్లల చదువు, మా ఇంటి ఖర్చులు అన్నీ ఆగిపోయాయి. ఆటో నడిపినా సంపాదన సరిపోవడం లేదు. ఎవరూ పట్టించుకోవడం లేదు. కనీసం మీరైనా మా అభ్యర్థనను వినాలి." అని కవిత వద్ద వేదనతో వివరించారు.ఆటో డ్రైవర్ కథ విన్న ఎమ్మెల్సీ కవిత స్పందిస్తూ తీవ్రంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్నిఆక్షేపించారు."అధికారంలోకి



వచ్చేవరకు ఒక మాట వచ్చిన తర్వాత మరొక మాట. ఇలానే ప్రజలను మోసం చేస్తూ వచ్చారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా జనాలను చీకట్లో ఉంచారు. రైతు నుంచి కార్మికుడు వరకు అందరూ ఇబ్బంది పడుతున్నారు. మీలాంటి నిరుపేదల సమస్యలను నేను తప్పకుండా ముందుకు తీసుకెళ్తాను. మీ కోసం నేను ఉన్నాను" అని హామీ ఇచ్చారు.కవిత మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టడం ప్రభుత్వం యొక్క బాధ్యత అని గుర్తుచేశారు. ప్రజల జీవితాలతో రాజకీయాలు చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అన్నారు. ఆటో డ్రైవర్లు, దినసరి కూలీలు, చిన్న వ్యాపారులుఇలాంటి వర్గాలు ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నాయని, వారి కష్టాలు అర్థం చేసుకుని త్వరగా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.స్థానికులు చెబుతున్నట్లు, శ్రీనివాస్ వంటి చాలామంది ఆటో డ్రైవర్లు ఆర్థిక సహాయం ఆశించి అప్పులు చేసి వాహనాలు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. కానీ ప్రభుత్వం మాట తప్పడంతో వారు అప్పుల భారం, పెరిగిన వడ్డీలు, రోజువారీ ఖర్చులతో సతమతమవుతున్నారు. ఈ సమస్యను కవిత ముందుకు తీసుకురావడంతో ఇతర బాధితులు కూడా ఆమెను కలవడానికి కవిత పర్యటనలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కూడా కాంగ్రెస్ పరిపాలనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ మాత్రమే అండగా నిలుస్తుందని, నిజమైన సంక్షేమం బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే జరిగిందని కవిత నాయకత్వం వహించిన బృందం పేర్కొంది. ఆటో డ్రైవర్ శ్రీనివాస్ వేదన ఇప్పుడు సోషల్ మీడియాలో కూడా వైరల్ అవుతోంది. ప్రభుత్వం చేసిన హామీలు అమలు కాకపోవడం వల్ల ఎన్ని కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయో మరోసారి వెలుగులోకి వస్తున్నాయి. ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా వినడానికి వచ్చిన కవిత స్పందించిన తీరు అనేకరిని ఆకట్టుకుంది.జిల్లాలో ఈ విషయం పెద్ద చర్చగా మారగా, ప్రజలు కూడా తమ సమస్యలను నిజాయితీగా చెప్పుకుంటే నాయకులు స్పందిస్తారన్న నమ్మకం పెరుగుతున్నట్టు కనిపిస్తోంది..

# ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో కరపత్రాల విధివిధానాలపై అవగాహన

## - అదనపు కలెక్టర్ మదన్ మోహన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రస్తుతం జరుగుతున్న పంచాయతీ ( సర్పంచ్, ఉప సర్పంచ్ , వార్డు సభ్యుల ) ఎన్నికలకు సంబంధించి పాటించవలసిన విధివిధానాలను తెలియజేయు నిమిత్తం జిల్లాలో గల ప్రింటింగ్ ప్రెస్ యజమానులందరితో శుక్రవారం అదనపు కలెక్టర్ మదన్ మోహన్ తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారుపంచాయతీ రాజ్ ఎన్నికలు (సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు) జరుగుతున్న సందర్భంలో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన విధివిధానాలు, ముఖ్యంగా ప్రచార కరపత్రాలు, పోస్టర్ల ముద్రణపై అమలుచేయవలసిన నిబంధనలను వివరించేందుకు, జిల్లాలో గల ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో అదనపు జిల్లా కలెక్టర్ మదన్ మోహన్ శుక్రవారం తన ఛాంబర్లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూపంచాయతీరాజ్ చట్టం సెక్షన్ 216 (ఎన్నికల నిర్వహణకు




సంబంధించిన నియమావళి) ప్రకారం, ఎన్నికల సంబంధిత కరపత్రాలు/పోస్టర్లు ముద్రించడానికి ముందు పబ్లిషర్ తప్పనిసరిగా క్రింది వివరాలతో కూడిన ప్రకటన పత్రం (డిక్లరేషన్) ను ప్రింటర్‌కు అందజేయాల్సి ఉంటుందని తెలిపారు:

పబ్లిషర్ సమర్పించవలసిన ప్రకటనలో ఉండవలసిన వివరాలు:

పబ్లిషర్ పేరు మరియు చిరునామా
ముద్రించవలసిన విషయ వివరాలు
ఇద్దరు సాక్షుల సంతకాలు
పబ్లిషర్ సంతకం
ప్రింటర్ కౌంటర్ సంతకం

ప్రింటర్ ముద్రణ అనంతరం సమర్పించవలసిన వివరాలు:

ప్రింటర్ పేరు & చిరునామా
పబ్లిషర్ పేరు & చిరునామా
పబ్లిషర్ ప్రకటన అందుకున్న తేదీ
ముద్రించిన విషయాల వివరణ (కరపత్రం/పోస్టర్, తేదీలు, పరిమాణం మొదలైనవి)
ముద్రిత ప్రతుల సంఖ్య
ముద్రించిన తేదీ
ముద్రణ ఖర్చు (రూ. %)
%ప్రింటర్ సంతకం (పేరు &సీల్‌తో సహా)

అభ్యర్థుల ఎన్నికల ఖర్చులు రికార్డు చేయాల్సిన అవసరం ఉన్నందున, పై వివరాలు ఉన్న అనుబంధం-A మరియు అనుబంధం%-దీ% ఫారాలను సక్రమంగా పూరించి, సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి / తహసీల్దార్ / రిటర్నింగ్ అధికారి / జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం వద్ద సమర్పించవలసిందిగా అదనపు కలెక్టర్ సూచించారు.

# అజాగ్రత్త నిర్లక్ష్య డ్రైవింగ్ వలన ఒక వ్యక్తి మరణానికి కారణమైన నిందితుడికి 3 నెలల జైలు శిక్ష

**-జిల్లాఎస్పీ రాజేష్ చంద్ర,**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

అజాగ్రత్తగా కారు నడిపి కమ్మరి కుంట నాగయ్యను కారుతో ఢీ కొట్టి అతని మరణానికి కారణమైన కారు యజమాని ని అరెస్టు చేసిన సంఘటనలో గాయపడిన వ్యక్తి మరణించడంతో అతనికి కోర్టు శిక్ష విధించింది. దీనికి సంబంధించిన కేసు వివరాలు ఇలా ఉన్నాయి. ఫిర్యాదుదారుడు కుమ్మరికుంట పరమేష్ s/o నాగయ్య వయసు : 34 yrs, నివాసం బీ కండెబల్లూర్ గ్రామం, జుక్కల్ మండలం .2017 ఆగస్టు 14 నాడు కండెబల్లూర్ గ్రామం నుండి జుక్కల్ గ్రామంకు కాలిబాటన నడుచుకుంటూ వెల్లుచుండగా, అదే సమయమున నింధితుడు అయిన మహమ్మద్ షామిమ్ ఏ మహమ్మద్ సమీమ్ S/O ఇస్రాయిల్, తన కారు నెంబర్ (తెల్ల కలర్ టాటా ఇండిగో మాంజ) గల ధానిని అతివేగముగా అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి వెంకట్ గౌడ్ హోటల్ దగ్గర పిర్యాది దారుని తండ్రికి కమ్మరి కుంట నాగయ్య(70) టక్కర్ ఇచ్చినాడు, పిర్యాధీ నాన్నకు రక్త గాయములు అయినవి, వెంటనే చికిత్స నిమిత్తము బాన్స్ వాడ



హాస్పిటల్ కు తరలించగా, ఆసుపత్రిలో డ్యూటిలో వున్న డాక్టర్ పరీక్ష చేసి మరణించి నాడు అని తెలిపినాడు. నిందుతుడు తన కారును అతి వేగంగా, అజాగ్రత్తగా నడిపి ఫిర్యాధి తండ్రి అయిన నాగయ్య మరణానికి కారణమైనాడు, కావున అతని పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అప్పటి జుక్కల్ ఎస్సై కి ఫిర్యాదు ఇవ్వగా ఎస్ఐ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసికేసు విచారణంలో బాగంగా సాక్షులను విచారించి, చుట్టుప్రక్కల వారిని విచారించి సరియగు సాక్ష్యాలను సేకరించి నిందితుడు మహమ్మద్ షామిమ్ ను అరెస్ట్ చేసి తదుపరి కోర్టుయందు అభియోగ పత్రం వేయడం జరిగింది. ఈ కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించి గౌరవ జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు బిచ్కుంద న్యాయమూర్తి. జె. వినీల్ కుమార్ నింధితుడికి 3 నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసును సక్రమంగా idర్యాప్తు చేసిన అప్పటి జుక్కల్ ఎస్సై ఏ. రవికుమార్, పోలీసు తరపున వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. రాజేశ్ గౌడ్ ని, కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత జుక్కల్ SHO కె. నవీన్ చంద్ర, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ జె. రామేశ్వర్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ జి. సాయిలు ను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు.

# రాష్ట్రస్థాయికి చెకుముకి టాలెంట్ పరీక్షకు ఎన్నికైన అంక్సాపూర్ విద్యార్థులు

**సూర్య వేల్పూర్**



ఈరోజు నిజాంబాద్ లోని నలంద హైస్కూల్లో నిర్వహించిన జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో జెడ్ పి హెచ్ ఎస్ అంక్సాపూర్ పాఠశాలకు చెందిన సిహెచ్ రుద్ర తేజ ఎం ఉచిత బి సహస్రలు పరీక్ష రాసి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్ మల్లేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా వీరికి గైడ్ చేసిన ఉపాధ్యాయుడు పసుపుల రఘునాథ్ అభినందించారు. జిల్లా స్థాయిలో జరిగిన టాలెంట్ లో జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన 49 నుండి నాలుగు టీములు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు జెవివి రాష్ట్ర అధ్యక్షులు చెలిమెల రాజేశ్వర్ తెలిపారు ఈ సందర్భంగా చైర్మన్ పద్మ గారు మురళి కృష్ణ గారు సీనియర్ అడ్వకేట్ గణపతి గారు క్యాషియర్ పండరి ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులందరినీ సర్టిఫికెట్ మరియు సైన్స్ పుస్తకాలతో అభినందించడం జరిగింది చెకుముకి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నందు అంక్సాపూర్ విద్యార్థులు విజయం సాధించినందుకు తనకు ఎంతగానో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా గైడ్ టీచర్ రఘునాథ్ తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది.

# డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ను కలిసిన మాజీ జెడ్పిటిసి

**సూర్య, నాగిరెడ్డిపేట్**



హైదరాబాద్ లో మినిస్టర్ క్వార్టర్స్ లో శుక్రవారం శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ను స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమ్మన్న గారి మనోహర్ రెడ్డి, మర్యాదపూర్వకంగా కలిశారు.

# ముప్కాల్ భూదేవ్ ఇండోర్ స్టేడియంలో జూనియర్ బాలబాలికలు కబడ్డీ శిక్షణ శిబిరం

**సూర్య ఇందూర్:**

శిక్షణ శిబిరం అనంతరం వచ్చే నెల డిసెంబర్ నెలలో బాలికల రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు నల్గొండ జిల్లా హాలియా లో మరియు బాలురకు 5 వ తేదీ నుండి 7వ తేదీ మహబూబ్ నగర్ జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో నిజామాబాద్ జిల్లా తరుపున పాల్గొంటారనీ నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆంద్యాల లింగయ్య, కే. గంగాధర్ రెడ్డి తెలియజేశారు.ఈ ప్రోబుల్స్ కు 25 బాలురు, 25 బాలికలు శిక్షణ శిబిరములో పాల్గొంటారని, ఇట్టి జూనియర్ బాల బాలికల కబడ్డీ కోచింగ్ క్యాంప్ కి NRI మోతే సురక్షిత్ రెడ్డి 50,000/- రూపాయలు స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ శిక్షణ శిబిర ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా NRI మోతే సురక్షిత్ రెడ్డి,ముప్కాల్ సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ పాల్ గారు,జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె గంగాధర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ రాజ్ కుమార్ PD, జాతీయ కబడ్డీ క్రీడాకారుడు అశోక్, యూనివర్సిటీ కబడ్డీ క్రీడాకారుడు తిరుపతి రెడ్డి, మోతే గంగారెడ్డి, ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ అంజయ్య ,కనకయ్య, గంగారాం, ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ కబడ్డీ కోచ్ సాయిలు , క్రీడాకారులు మరియు పాల్గొన్నారు.

# ఆది మల్లన్నకు నైవేద్యాలు

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం పడగల గ్రామం లోని ఆది మల్లన్న జాతర ఘనంగా జరుపుకున్నారు. మొదటి రెండు రోజు లు అంగరంగ వైభవంగా కార్యక్రమా లు నిర్వహించి చివరి రోజైన నేడు ఆది మల్లనకు నైవేద్యాలను సమర్పించారు. అలాగే రైతులు పండి స్తున్న పసుపు పంటను తీసుకువచ్చి స్వామివారికి సమర్పించి మంచి దిగుబడు రావాలని కోరుకున్నారు. ఇట్టి కార్యక్రమాలు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పోలీస్ శాఖ జాతర సందర్భంగా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇట్టి జాతరకు నిజామాబాద్ జిల్లా నే కాకుండా చుట్టు పక్కల జిల్లాల నుండి కూడా భక్తులు హాజరై తమ మొక్కులను తీర్చుకు న్నారు.